# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 259 (కాంప్లిమెంటరీ కాపీ) 3-6-2024 పేజీలు : 14 Digital Edition




## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి
# మతిభ్రమించింది

- ముఖ్యమంత్రి, మంత్రులు అబద్ధాలతో ప్రభుత్వాలు నడుపుతున్నారు.
- ప్రభాకర్ రావుని కలిసినట్లు రుజువు చేస్తే ముక్కు నేలకురాస్తా..
- లేకుంటే వెంకట్ రెడ్డి ముక్కు నేలకు రాయాలని సవాల్..
- మాజీ మంత్రి హరీష్..

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి మతిభ్రమించిందని, ఆయన డాక్టరుకు చూపించుకోవడం మంచిదని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు విమర్శించారు. ముఖ్యమంత్రి, మంత్రులు అబద్ధాలతో ప్రభుత్వాలు నడుపుతున్నారని చెప్పడానికి ఆ ఆరోపణ ఒక ఉదాహరణ అంటు మండి పడ్డారు. తాను తన కుటుంబ సభ్యులతో విదేశాలకు వెళ్ళింది వాస్తవమని, అయితే నేను అమెరికా వెళ్లినట్టు, ప్రభాకర్ రావును కలిసినట్టు మంత్రి వెంకట్ రెడ్డి మాట్లాడారని ఇది అసత్యమన్నారు. తాను అమెరికా వెళ్లి, ప్రభాకర్ రావుని కలిసినట్లు రుజువు చేస్తే అమరవీరుల స్తూపం ముందు ముక్కు నేలకు రాయడానికి నేను సిద్ధమని.. రుజువు చేయకపోతే వెంకట్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పి అమరవీరుల స్తూపం ముందు ముక్కు నేలకు రాయాలని సవాల్ చేశారు. తాను ఏ దేశం వెళ్లాను, ఏ హోటల్‌లో ఉన్నాను తదితర వివరాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

నా పాస్‌పోర్ట్‌తో సహా ఇతర వివరాలు తీసుకొని బహిరంగ చర్చకు వస్తాను.. పాస్‌పోర్టులో ఇమిగ్రేషన్ ఇన్ అండ్ అవుట్ వివరాలు ఉంటాయి.. కనీస జ్ఞానం లేకుండా పబ్లిసిటీ కోసం కోమటిరెడ్డి మాట్లాడటం చౌకబారుతనం స్పష్టమవుతుందన్నారు. కోమటిరెడ్డి దగ్గర ఉన్న వివరాలతో రుజువు చేయాలని, ఆధారాలతో రావాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆధారాలతోరాని పక్షాన బేషరతుగా క్షమాపణ చెప్పాలి. అమరవీరుల స్తూపం వద్ద ముక్కు నేలకు రాయాలని సవాల్ విసిరారు. కోమటిరెడ్డి చెప్పిన తేదీన, చెప్పిన టైంకి అమరవీరుల స్తూపం వద్దకు నేను వస్తాను, మీ ఆధారాలతో మీరు రండి.. టీవీల్లో బ్రేకింగ్ స్క్రోలింగ్‌ల కోసం చిల్లర వ్యాఖ్యలు చేయడం మాని పాలనపై దృష్టిసారించాలని హితవు పలికారు. నిరాధార నిందలు వేసి నా వ్యక్తిత్వాన్ని దెబ్బతీయాలనుకునే చౌకబారు ప్రయత్నాలు మానుకొని కోమటిరెడ్డి తన హుందాతనాన్ని నిలుపుకోవాలని సూచించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారు. ఏది మాట్లాడినా జాగ్రత్తగా మాట్లాడండి. ఆ భగవంతుడు మీకు సద్బుద్ధిని ప్రసాదించాలని కోరుకుంటున్నానన్నారు.

## ఇల్లు లేని పేదోళ్ళకి...
# ఐదు లక్షలు



- గుడ్ న్యూస్ చెప్పిన సీఎం రేవంత్
- ఆర్థిక పునర్జీవం భవిష్యత్ నిర్మాణం
- ఆడబిడ్డలకు ఫ్రీ బస్ సౌకర్యం కల్పించాం
- రాజీవ్ ఆరోగ్యశ్రీ కాంగ్రెస్ పేటెంట్ స్కీం
- పేదలందరికి కార్పొరేట్ వైద్యం
- గవర్నమెంట్ హాస్పిటల్ ఆధునికరిస్తున్నం
- సొంత ఇంటి కల నెరవేరుస్తాం
- ప్రతీ నియోజకవర్గంలో 3500 ఇళ్ళు నిర్మిస్తాం
- ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు
- జాతీయ జెండా ఎగురవేసిన సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఇళ్లులేని పేదలకు గుడ్‌న్యూస్ చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన రోజునే రెండు గ్యారంటీలు అమలు చేశామని.. త్వరలోనే ఇళ్లులేని పేదలకు సాయం అందిస్తామని చెప్పారు. ఇళ్ల నిర్మాణానికి ఈ ఒక్క ఏడాదే రూ.22,500 కోట్లు వెచ్చించనున్నట్లు వెల్లడించారు.

తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా గన్‌పార్క్ వద్ద అమరవీరులకు నివాళులర్పించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు.. ఆ తర్వాత పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన ఉత్సవాల్లో పాల్గొన్నారు. అక్కడ పతాకావిష్కరణ అనంతరం సీఎం రేవంత్ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఆ తర్వాత ప్రముఖ కవి అందెశ్రీ రచించిన తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' గేయాన్ని ఆవిష్కరించారు.





అనంతరం సుదీర్ఘంగా ప్రసంగించిన సీఎం రేవంత్.. అమరుల ఆశయాలు, ప్రజల కలలు నెరవేర్చే దిశగా కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. సాంస్కృతిక పునరుజ్జీవనం, ఆర్థిక పునరుజ్జీవనం అంశాలు తెలంగాణ భవిష్యత్ నిర్మాణానికి కీలకాంశాలని వెల్లడించారు. ఆ దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే రెండు గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. ఆడబిడ్డలు, ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని... పైసా ఖర్చు లేకుండా ఆడబిడ్డలు రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచితంగా వెళ్లే అవకాశం ఈ పథకం కల్పిస్తోందన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ అన్నది కాంగ్రెస్ పేటెంట్ పథకం అని. దీని ద్వారా

మిగితాది 2లో...

## ఆర్టీసీ ఉద్యోగులకు
# గుడ్ న్యూస్

- త్వరలో టీజీఎస్ఆర్టీసీలో 3 వేల ఉద్యోగాలు భర్తీ
- టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్



2లో..

## రాష్ట్ర గీతాన్ని ఆవిష్కరించిన సీఎం

- తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు
- అమరవీరులకు సీఎం రేవంత్ నివాళులు
- పరేడ్ గ్రౌండ్‌లో పతాకావిష్కరణ



2లో..




7లో..

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ
# దినోత్సవ వేడుకలు


- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..
- పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్ పర్సన్..హేమలత శేఖర్ గౌడ్

## చప్పగా!




## నేటి నుండి..
# టోల్ చార్జీలు పెంపు

- ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని టోల్ ఛార్జీల పెంపు వాయిదా
- నేటి అర్ధరాత్రి నుంచి అమల్లోకి
- .నిర్వహణ సంస్థ ఐఆర్బీ ప్రకటన



2లో..



7లో..

## అమ్మ, నాన్నపై ప్రేమతో..

- సిద్ధిపేటలో గుడి కట్టించిన కుమారులు

# ఆపద్భాంధవుడు మన హరీశ్ రావు

ఆపదలో అండగా నిలిచేవాడే లీడర్, ఈ పదానికి సరిగ్గా సరిపోతాడు.. ఆరడుగుల బుల్లెట్, మన మాజీ మంత్రివర్యులు, ఓటమి ఎరుగని మేను మగదీరుడు తన్నీరు హరీశ్రవు. సిద్దిపేటలో ఎక్కడ ఆపద వచ్చినా క్షణాల్లో వాలిపోయి పరిష్కారం అయ్యేవరకు ఉండటమే ఆయన నైజం. కొద్ది నెలల క్రితం సిద్దిపేట సబ్ స్టేషన్లో జరిగిన అగ్ని ప్రమాదం సందర్భంగా ఆయన స్పంధించిన తీరు మరోసారి ఆయన లీడరిజాన్ని నిరూపించుకున్నాడు హరీశ్రావు. గురువారం సాయంత్రం 6.35 నిః ప్రాంతంలో సిద్దిపేట నడిబొడ్డున ఉన్న 220/132 సబ్ స్టేషన్లోని 100 ఎంబీఏ పవర్ ట్రాన్స్ ఫార్మర్లో సాంకేతిక సమస్యలు రావడంతో ఒక్కసారిగా భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. పవర్ ట్రాన్స్ ఫార్మర్లో లక్ష లీటర్ల ఆయిల్ ఉండటంతో అగ్ని ప్రమాదం మూలంగా మంటలు ఎగిసిపడ్డాయి. సిద్దిపేట మొత్తం పొగలు వ్యాపించాయి. ఆసమయంలో హైదరాబాద్లో ఉన్న హరీశ్రావుకు సెల్ఫోన్లో సమాచారం అందగానే హుటాహుటిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి సిద్దిపేటకు బయలు దేరారు. కారు ప్రయాణంలోనే ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, విద్యుత్ శాఖ కార్యదర్శి రిజ్వీలతో అగ్ని ప్రమాదం, విద్యుత్ పునరుద్ధరణ గురించి మాట్లాడారు. హైదరాబాద్ నుండి 7.30 వరకల్లా గంట సేపట్లో సిద్దిపేటలోని సంఘటనా స్థలంకు చేరుకున్నారు. సిద్దిపేటతో పాటు దుబ్బాక, హుస్నాబాద్, గజ్వేల్ ల నుండి అగ్నిమాపక శకటాలను తెప్పించారు. గంట సేపు సామాన్యుడిలా మంటలు ఆర్పించడానికి తహతహలాడారు. అధికారులతో పాటు బీఆర్ఎస్ శ్రేణులను పురమాయించారు. వాటర్ ట్యాంకర్లను తెప్పించారు. ఎట్టకేలకు రాత్రి 10 గంటల సమయంలో మంటలను ఆర్పించడంతో ఊపిరి పీల్చుకున్నారు. వాస్తవానికి అగ్ని ప్రమాదం మూలంగా రాత్రి సిద్దిపేట పట్టణంలో కరెంటు సరఫరా జరగదని పట్టణ వాసులంతా భావించారు. కానీ హరీశ్ రావు మెరుపు తీగలా స్పందించి మంటలు అర్పించడంతో పాటు విద్యుత్ పునరుద్దణ మీద కూడా దృష్టి పెట్టి గంట వరకల్లా సిద్దిపేట చుట్టూరా ఉన్న సబ్ స్టేషన్ల ద్వారా విద్యుత్ పునరుద్దరణ గావించారు. ఈ చొరవతోనే అందుకే ఇక్కడి ప్రజలకు భారీ మెజారిటీ అందిస్తూ రికార్డులు బ్రేక్ చేస్తుంటారు.

సిద్దిపేట పట్టణంలో ఇంత పెద్ద అగ్ని ప్రమాదం సంభవిస్తే కాంగ్రెస్ మంత్రులు ఒక్కరూ కానరాలేరు. ఇంటి మనిషి హరీశ్రావు మాత్రం తక్షణం స్పందించారు. మంటలు వ్యాపిస్తున్న సందర్భంలో ఆయన తీసుకున్న చొరవ, అక్కడున్నవారిని ఆలోచింపజేసింది. ఇతర నాయకులు అయితే సంఘటన చూసి అధికారులతో మాట్లాడి చేతులు దులుపుకునేవారు. హరీశ్రరావు జీవితంలో ఇలాంటి సంఘటనలు ఎన్నో ఉన్నాయి. తెలంగాణ ఉద్యమంలో గులాబీ బాస్ కేసీఆర్కు అడుగులో అడుగై ముందుకు సాగారు. పార్టీకి కష్ట కాలంలో అర్జునుడిలా ఆపద్భాంధవుడయ్యాడు. ఉప ఎన్నికల్లో అలివి కాని విజయాలను అందించాడు. కరోనా సమయంలో ఆయన స్పంధించ తీరు మరువలేము. సిద్దిపేటలో హిందూ, ముస్లీం గొడవలు జరిగినప్పుడు శాంతి కోసం ఆయన తీసుకున్న చొరవ మరిచిపోలేనిది. ప్రతిపక్షంలో

నేడు అసెంబ్లీలో సింహం సింగిల్గా అన్నట్లు.. అధికార పక్ష నాయకులను ఆధారాలతో సహా వల్లె వేసి గడగడలాడించాడు. ఎంతో మంది ప్రజల్లోకి వస్తుంటారు పోతుంటారు.. కొందరు మాత్రమే ప్రజల గుండెల్లో నిలిచిపోతారు.. ఆ కోవలోనే మన హరీశ్రావు తెలంగాణ ప్రజల మనసులో తనదైన ముద్ర వేసుకున్నాడు. రాజకీయాలు అంటే.. బిల్డప్లు చేసుకుంటూ ముందుకు పోవడం కాదు, ప్రజల్లోకి వెళ్లి, ప్రజల కష్టాలను దూరం చేస్తూ వ్యవస్థలో మార్పులు తీసుకువస్తూ... భావితరాలకు బంగారు బాట వేస్తూ హరీశ్రావు చెరగని ముద్ర వేసాడు.

ప్రతిక్షణం ప్రజల గురించే ఆలోచన, ఎమ్మెల్యేగా ఉన్నా, ఉద్యమ నేతగా ఉన్నా, మంత్రిగా ఉన్నా తన పరిధిలో దూసుకుపోవడమే ఆయన

ఎంచుకున్న మార్గం. పొద్దున లేచిన నుండి మొదలు పెడితే అర్ధరాత్రి వరకు ప్రజల కోసమే పనిచేసే హార్డ్ వర్కర్ ప్రతిపక్షాల నుండి శభాష్ అనిపించుకున్న నాయకుడీయన. 2004లో సిద్దిపేట శాసనసభకు జరిగిన ఉప ఎన్నికల్లో కెసీఆర్ వారసునిగా అరంగేంట్రం చేసిన ఆయన ఇంతింతై వటుడింతై అన్నట్లు సిద్దిపేట నుండి రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టిన ఆయన తిరిగి వెనక్కి చూడకుండా జిల్లా, రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేసాడు. తెలంగాణ ఉద్యమంలో హరీశ్రావు పాత్ర సువర్ణక్షరాలతో లిఖించబడిందని చెప్పవచ్చు. పచ్చి సమైఖ్య ముఖ్యమంత్రి వైఎస్ఆర్ను అసెంబ్లీలో తెలంగాణ గొంతుకై నిలువరించిన ఘనత ఆయనిది. పల్లెల్లో మాస్ లీడర్ గా ప్రజల్లోకి చొచ్చుకుపోయిన ఆయన అవసరమైన సమయాల్లో క్లాస్ లీడర్ గా ఉండటం ఆయన ఘనతగా చెప్పుకోవచ్చు. చూడటానికి సున్నితంగా కనిపించే ఆయన అణువణువునా మూర్తీ భవించిన ఉద్యమ రూపం. సమస్య వస్తే 108లా స్పంధించడం ఆయనకే సొంతం. కెసీఆర్ చారిత్రాత్మక దీక్షలో హరీశ్రావు పాత్ర వెలకట్టలేనిది. ఇంట గెలిచి రచ్చ గెలువాలన్నట్లు సిద్దిపేటను అభివృద్ధిలో రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుపుతూ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. మాజీ మంత్రిగా రాష్ట్రంలో సుడిగాలి పర్యటనలు చేస్తున్నా ఆయన మనసంతా సిద్దిపేట పైనే. కొంత సమయం దొరికినా సిద్దిపేటలో ఇట్టే వాలిపోతాడు. సిద్దిపేటలో ఎమ్మెల్యేగా తన రికార్డులను తానే తిరుగరాస్తూ ప్రభంజనం సృష్టిస్తున్నాడు. తెలంగాణ సాకారమయ్యాక రాష్ట్ర భారీ నీటిపారుదల, మార్కెటింగ్, శాసనసభ, మైనింగ్ వ్యవహారాల శాఖ మంత్రిగా తన సత్తా చాటారు. అర్ధ రాత్రి ఆపరాత్రి హరీశ్రరావు సర్ వొస్తాడో తెలియదు అన్నట్టు అధికారులు, కాంట్రాక్టర్లు పనుల్లో మునిగిపోయే వారు. అధికారులతో హరీశ్రావు నిరంతర సమీక్షల మూలంగా నీటిపారుదల శాఖలో పనులు జోరుగా సాగాయి. సీఎం కెసీఆర్ అడుగులో అడుగై... కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో, మిషన్ కాకతీయ ద్వారా చెరువు, కుంటల పునరుద్దరణలో తనదైన పాత్ర పోషించారు. ఏ బాధ్యత అప్పగించినా నూటికి నూరు శాతం బాధ్యతగా పనిచేయడం హరీశ్రావుకే చెల్లుతుంది. నాడు వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా రాష్ట్రంలో వైద్య వ్యవస్థలో చెరగని ముద్ర వేశాడు.

నేను రానుబిడ్డ సర్కారు ఆసుపత్రికి అన్న స్థానంలో.. నేను పోతా బిడ్డా సర్కారు ఆసుపత్రికి అన్నట్లు తీర్చిదిద్దారు. సీఎం కెసీఆర్ గారి ఆలోచనలను నిజంచేయడంలో హరీశ్రావు కీలక పాత్ర పోషిస్తున్నాడు. నాడు ఉద్యమం అయినా, తర్వాత ఎన్నికలైనా, ఎమ్మెల్యేగా అయినా, మంత్రిగా అయినా, ప్రతిపక్ష నాయకుడిగా అయినా సమర్థవంతంగా పనిచేస్తూ పదవికి వన్నెతెస్తున్నాడు. తెలంగాణ యువ సమాజానికి ఐకాన్ గా నిలుస్తున్నాడు. టీఆర్ఎస్ పార్టీకి గొంతుకై అధికార పక్ష నాయకుల గుండెల్లో నిద్ర పోతున్నాడు.. అభివృద్ధిలో ఆదర్శంగా సిద్దిపేట...

ఇంట గెలిచి రచ్చ గెలవాలన్న నానుడితో సిద్దిపేట నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత హరీశ్రావు సొంతం. ఏకొత్త పథకం అయినా, కొత్త ఆలోచన అయినా సిద్దిపేటలోనే రూపుదాల్చుకొని రాష్ట్రమంతా విస్తరున్న విషయాన్ని గమనించారు. ఇంటింటికి మరుగుదొడ్లు, ఇంటికో చెట్టు, ఎల్ఈడీ లైట్లు వాడకం, ఇంకుడు గుంతల నిర్మాణం, తడిచెత్త పొడిచెత్త కార్యక్రమం, గల్లి గల్లిలో సీసీ కెమెరాల ఏర్పాటు, అధునాతన వైకుంఠధామాలు, మోడల్ రైతు బజార్లు, ప్లాస్టిక్ నియంత్రణ కోసం స్టీల్ బ్యాంక్ల ఏర్పాటు, కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు, ఫ్లడ్ లైట్లతో జాతీయ స్థాయి స్టేడియం. స్విమ్మింగ్ పూల్. ఇండోర్ స్టేడియం, మురుగునీటిని శుద్ధిచేసే ప్లాంటు, భూగర్భ మురుగునీటి కాల్వల నిర్మాణం, నిరుద్యోగులకు వరంగా ఐటీ టవర్, సిద్దిపేటలో పాస్పోర్ట్ సేవా కేంద్రం, ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టుల కోసం వెల్ నెస్ సెంటర్, పట్టణం చుట్టూరా నాలుగు పాలిటెక్నిక్ కళాశాలల ఏర్పాటు, ఆధునాతన వసతులతో దోబీఘాట్; మోడల్ గ్రంధాలయం, మెడికల్ కళాశాలు, ఎల్వీ ప్రసాద్ వారి కంటి వైద్యశాల లాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్రంలోనే సిద్దిపేటను ఆదర్శంగా నిలిపారు. దక్షణ భారతదేశంలోనే క్లీన్ సిటీగా సిద్దిపేటకు గౌరవం దక్కింది. కోమటి చెరువును ట్యాంక్బండ్ ఏర్పాటు చేసి, వ్రేలాడే వంతెన, పార్కులను ఏర్పాటు చేయడంతో ఎంతో ఆకట్టుకుంటుంది. దూర ప్రాంతాల నుండి పర్యాటకులు సిద్దిపేటకు వస్తూ అభివృద్ధిని చూసి ఔరా అంటున్నారు. హరీశ్రావు తెలంగాణ చరిత్రలో చెరగని, తరగని ముద్ర వేసిభావితరాలకు ఐకాన్ గా నిలిచారు. మెరుగైన సమాజం ఏర్పాటు చేసి భావితరాలకు ఆదర్శంగా నిలపాలన్న ఉక్కు సంకల్పంతో ముందుకు సాగుతున్న మన తెలంగాణ గుండె చప్పుడు హరీశ్రావు గారికి ఈనెల 3న జన్మదినోత్సవం సందర్భంగా హృదయ పూర్వక శుభాకాంక్షలు..నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని మనస్పూర్తిగా భగవంతున్ని కోరుకుంటూ....



ఫ్రిలాన్స్ జర్నలిస్టు,

## ఓడిపోయాను అని బాధ పడకు..

మన పెద్దలు సందర్భాన్ని బట్టి ఏదో ఒక సమయంలో ఏదో ఒక సామెతను ఉపయోగిస్తూ ఉంటారు.. అలానే ఇప్పుడు కూడా ఒక మంచి మాట మన ముందుంది.. విజయం అనేది ప్రతి ఒక్కరికీ దక్కుతుంది..కానీ ఆ విజయం ఎలా దక్కింది అనేది ముఖ్యం..కొంతమంది ఎంత ప్రయత్నించినా కూడా విజయాన్ని చేరుకోలేరు.. కానీ కొంతమందికి ఏమో విజయం అదృష్టంలా వరిస్తుంది..కానీ గెలిచిన వారికీ ఓడిన వారికీ మధ్య తేడా చాలా ఉంటుంది..గెలిచిన వారి కంటే ఓడిన వారికే ఏ విషయం పై నైనా పట్టు ఎక్కువ ఉంటుంది.. ఉదాహరణకు ఏదైనా ఒక పరుగు పందెం ని తీసుకుందాం. మనం చిన్నప్పుడు చదివే ఉంటాం తాబేలు,కుందేలు పరుగు పందెం కథ.. కుందేలు ఏమో వేగంగా పరుగెడుతుంది. మరి తాబేలు అడుగులో అడుగు వేసుకుంటూ నెమ్మదిగా నడుస్తూ వెళ్తుంది. కానీ విజయం సాధించాలనే పట్టుదల తాబేలుకు ఉండడంతో ప్రయత్నించి, ప్రయత్నించి చివరకు గెలుస్తుంది. కాబట్టి ఏదైనా సరే మనం ప్రయత్నిస్తేనే గెలుస్తాము అనే విషయాన్ని అందరూ గుర్తుపెట్టుకోవాలి. ఓడితే జీవితం అంతటితో ఆయిపోదు..

ఒకసారి ఓడిపోయిన అంతమాత్రాన జీవితం అంతటితో అయిపోదు.మనకు శక్తి ఉన్నంతవరకూ పోరాడుతూనే ఉండాలి.కేవలం ఈ ఒక్క చిన్న పనే కాదు..మనం ప్రస్తుతం పుస్తకాల్లో చదువుకుంటున్న ఎంతో మంది శాస్త్రజ్ఞులు..వారు సాధించిన అన్ని రంగాలలోనూ ఒకేసారి వారు విజయాన్ని సాధించలేదు. ఎన్నోసార్లు ఓటమిని రుచి చూసిన తర్వాతనే వారు విజయాన్ని సాధించారు..

కాబట్టి మనం కూడా ఏ విషయంలో నైనా విజయాన్ని సాధించాలంటే మాత్రం, ఒకసారి ఓడిపోతే దాన్ని వదిలేయకూడదు. పదేపదే ప్రయత్నించి చివరికి విజయం చేరుకోవాలి. అప్పుడే మన జన్మకు సార్థకమవుతుంది.. అప్పుడే మన పెద్ద వాళ్లు మనకు చెప్తూ ఉంటారు ఓడిపోయామని బాధ పడకు...విజయం వచ్చే వరకూ పోరాడు అని..ఫ్రెండ్స్ మీరు కూడా ఏదైనా ఒక విషయం పై ఓటమిని చవి చూస్తే,అది మీ విజయానికి నాంది అని గుర్తుంచుకోండి.

గోనె మార్కండేయులు..



## ఇల్లు లేని పేదోళ్ళకి...
# ఐదు లక్షలు

(మొదటిపేజీ తరువాయి)

తొలి సారి పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. ఈ పథకాన్ని మరింత సమర్థంగా అమలు చేయడానికి ఐదు లక్షలు ఉన్న పరిధిని డిసెంబర్ 9, 2023 నుండి పది లక్షల రూపాయలకు పెంచి అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల ఆధునీకరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ వెల్లడించారు.

రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా ఇళ్లులేని నిరుపేదలకు సీఎం రేవంత్ గుడ్న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో లక్షల మంది ప్రజలు సొంత ఇళ్ల కోసం ఎదురు చూస్తున్నారన్న సీఎం.. వారి కలలు నెరవేర్చేందుకు భద్రాద్రి రాముడి సాక్షిగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ఈ ఒక్క ఏడాదే 22,500 కోట్ల రూపాయలు వెచ్చింది... పేదల కోసం 4,50,000 ఇళ్లు నిర్మించబోతున్నట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున ఇవ్వబోతున్నామని.. ఇంటి స్థలం లేని వారికి స్థలం, స్థలం ఉన్న వారికి ఇంటి కోసం 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేయబోతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు
# గుడ్ న్యూస్

రణీయమని టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ అన్నారు. పెరిగిన రద్దీకి అనుగుణంగా 2000 కొత్త డీజిల్, 990 ఎలక్ట్రిక్ బస్సులను దశల వారీగా వాడకంలోకి తీసుకువస్తామన్నారు. ఇందుకు అనుగుణంగా 3 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆర్టీసీ ఉద్యోగుల పాత్ర చిరస్మరణీయమని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ అన్నారు. 'బస్ కా పయ్యా నహీ ఛలేగా' నినాదంతో చేపట్టిన సమ్మె తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ స్పూర్తితోనే సంస్థలో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు.హైదరాబాద్ లోని బస్ భవన్ ప్రాంగణంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమర వీరులకు ఆయన నివాళులు అర్పించారు. అనంతరం టీజీఎస్ఆర్టీసీ భద్రతా సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు.

ఉద్యమంలో ఆర్టీసీ ఉద్యోగులు పాత్ర చిరస్మరణీయం ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ....... తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమంలో ఎంతోమంది అమరులయ్యారని, రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా టీజీఎస్ఆర్టీసీ కుటుంబం తరపున అమరులకు ఘన నివాళులర్పిస్తున్నామని అయన అన్నారు. "ఆర్టీసీ ఉద్యోగులు 2011లో 29 రోజులపాటు " మేము సైతం " అంటూ సకల జనుల సమ్మెను కొనసాగించారని గుర్తుచేశారు. దేశ చరిత్రలో జరిగిన అతి పెద్ద సమ్మెల్లో సకల జనుల సమ్మె ఒకటిగా నిలిచిందన్నారు. ఈ సమ్మెలో పెద్ద ఎత్తున 56,604 మంది ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొని స్వరాష్ట్ర సాధనకు నిర్విరామంగా కృషి చేశారు. తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ ఉద్యోగుల పాత్ర చరిత్రలో నిలిచిపోయింది అని సజ్జనార్ అన్నారు. మహాలక్ష్మి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకాన్ని ప్రభుత్వం ప్రకటించిన 48 గంటల్లోనే అమలు చేశామని, ఆర్టీసీ ఉద్యోగులు ఉద్యమ స్పూర్తితో పని చేస్తుండటం వల్లే మహాలక్ష్మి విజయవంతంగా అమలవుతోందన్నారు.



మహాలక్ష్మి పథకం అమలుకు ముందు ప్రతి రోజు సగటున 45 లక్షల మంది ప్రయాణిస్తే......ప్రస్తుతం 55 లక్షల మంది టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు.

**త్వరలోనే 3 వేల ఉద్యోగాలు భర్తీ**

రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో దాదాపు 7 ఏళ్లకు పైగా పెండింగ్ లో ఉన్న 2017 వేతన సవరణను చేసి......ఉద్యోగులకు 21 శాతం ఫిట్మెంట్ ను సంస్థ ప్రకటించిందన్నారు. పెండింగ్ లో ఉన్న 9 డీఏలను మంజూరు చేశామని చెప్పారు.గత రెండేళ్లలో 1500 కొత్త డీజిల్ బస్సులను కొనుగోలు చేసి అందుబాటులోకి తీసుకువచ్చామని వివరించారు. మహాలక్ష్మి పథకంతో పెరిగిన రద్దీకి అనుగుణంగా మరో 2000 కొత్త డీజిల్, 990 ఎలక్ట్రిక్ బస్సులను దశల వారీగా వాడకంలోకి తీసుకురావాలని యాజమాన్యం నిర్ణయించిందని తెలిపారు. డీజిల్, ఎలక్ట్రిక్ బస్సులను కలుపుకుని మొత్తంగా 2990 కొత్త బస్సులు త్వరలోనే అందుబాటులోకి వస్తాయన్నారు. కొత్త బస్సులకు అనుగుణంగా 3 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించిందని తెలిపారు. ప్రభుత్వ అనుమతితో వాటిని వీలైనంత త్వరగా భర్తీ చేస్తామని వెల్లడించారు.

## నేటి నుండి..
# టోల్ చార్జీలు పెంపు

ఓఆర్ఆర్ టోల్ ఛార్జీలు పెంచుతున్నట్లు నిర్వహణ సంస్థ ప్రకటించింది. టోల్ నిబంధనల మేరకు నేటి

ప్రకటించింది.దేశ వ్యాప్తంగా లోక్ సభ ఎన్నికల పోలింగ్ ముగిసింది. దీంతో మళ్లీ బాదుడు మొదలైంది. ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని టోల్ ఛార్జీల పెంపు వాయిదా వేసిన కేంద్రం... జూన్ 3 నుంచి ఛార్జీలు పెంచుతున్నట్లు ప్రకటించింది. దేశ వ్యాప్తంగా జాతీయ రహదారులపై టోల్ ఛార్జీలు పెరిగాయి. ఈ క్రమంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఓఆర్ఆర్ టోల్ ఛార్జీలు పెంచుతున్నట్లు... నిర్వహణ సంస్థ ఐఆర్బీ ప్రకటించింది.

గ్రేటర్ పరిధిలో 2 లేన్ల సర్వీస్ రోడ్లతో 158 కి.మీ పొడవు, 8 లేన్ల యాక్సెస్ కంట్రోల్డ్ ఎక్ ప్రెస్ వేతో కలిసి ఓఆర్ ఆర్ ఉంది. ఓఆర్ ఆర్ పై ఐఆర్బీ గోల్కొండ ఎక్స్ ప్రెస్ వే సంస్థ గత ఏడాది నుంచి టోల్ రుసుములు వసూలు చేస్తుంది. జూన్ 3 నుంచి ఓఆర్ఆర్ పై టోల్ రుసుములు 2024 25 టోల్ నిబంధనల ప్రకారం పెంచుతున్నట్లు నిర్వహణ సంస్థ ప్రకటించింది. ఏటా ఏప్రిల్ 1న టోల్ రుసుములు మార్పులు చేస్తుంటారు. అయితే ఈ ఏడాది ఎన్నికల కోడ్ కారణంగా టోల్ పెంపు వాయిదా పడింది.

ఓఆర్ఆర్ పై టోల్ వివరాలు ప్రతి కి.మీకి రేటు (రూపాయల్లో) కారు/జీపు/వ్యాను/ఎల్ఎమ్వీ/ఎస్యూవీ/ఎమ్వీవీ రూ.2.34

ఎల్సీవీ/మిని బస్ రూ.3.77

బస్/2 యాగ్జిల్ ట్రక్ రూ.6.69

3 యాగ్జిల్ వాణిజ్య వాహనం రూ.8.63

భారీ నిర్మాణ మెషినరీ/ఎర్త్ మూవింగ్ ఎక్విప్మెంట్/4,5,6 యాగ్జిల్ ట్రక్కులు రూ.12.40

ఓవర్ సైజ్డ్ వాహనాలు(7 లేదా అంతకంటే ఎక్కువ యాగ్జిల్స్) రూ.15.09 పెరిగిన టోల్ ఛార్జీలు (జూన్ 3) నేటి అర్ధరాత్రి 12.00 నుంచి అమల్లోకి రానున్నాయి. కొత్త ఛార్జీలపై అవగాహనకు టోల్ ప్లాజా వద్ద బోర్డులు ఏర్పాటు చేసినట్లు నిర్వహణ సంస్థ తెలిపింది. వాహనదారులు సహకరించాలని నిర్వాహకులు కోరుతున్నారు. కొత్త టోల్ రేట్లు, రోజు వారీ పాసులు, నెలవారీ పాసులు కోసం హెచ్.ఎం.డి.ఎ వెబ్ సైట్ https://www.hmda.gov.in/ ను సందర్శించండి. ఎన్హెచ్ఏఐ ఉత్తర్వుల మేరకు టోల్ప్లాజాల వద్ద టోల్ రుసుములు జూన్ 3 (నేటి అర్ధరాత్రి) నుంచి పెరగనున్నాయి. ఏటా ఏప్రిల్ 1న టోల్ రుసుములు పెంచుతుండగా ఈసారి లోక్సభ ఎన్నికల కారణంగా టోల్ ఛార్జీల పెంపును వాయిదా వేయాలని ఈసీ ఆదేశించింది. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ జూన్ 1తో ముగియడంతో టోల్ ధరల పెంపునకు ఈసీ అనుమతి ఇచ్చింది. దీంతో ఎన్హెచ్ఏఐ ఉత్తర్వులు జారీ చేసింది. టోల్ ఛార్జీల పెంపు సగటున 5 శాతం వరకు ఉంటుంది. పెంచిన ధరలు మార్చి 31, 2025 వరకు అమలులో ఉంటాయని ఎన్హెచ్ఏఐ ప్రకటించింది.

**హైదరాబాద్-విజయవాడ హైవే**

హైదరాబాద్విజయవాడ (NH no.65) జాతీయ రహదారిపై...తెలంగాణలోని పంతంగి, కొర్లపహాడ్, ఏపీలో చిల్లకల్లు వద్ద టోల్ప్లాజాలను జీఎంఆర్ నిర్వహిస్తోంది. కార్లు, జీపులు, వ్యాన్లకు ఒక వైపు ప్రయాణానికి రూ.5, ఇరువైపులా కలిపి రూ.10, తేలికపాటి వాణిజ్య వాహనాలు ఒక వైపు ప్రయాణానికి రూ.10, ఇరువైపులా కలిపి రూ.20, బస్సులు, ట్రక్కులకు ఒక వైపు ప్రయాణానికి రూ.25, ఇరువైపులా రూ.35, భారీ రవాణా వాహనాలకు ఒక వైపు ప్రయాణానికి రూ.35, ఇరువైపులా రూ.50 వరకు టోల్ ఛార్జీలు పెంచారు. స్థానికులకు నెలవారీ పాస్ రూ.330 నుంచి రూ. 340కి పెంచినట్లు పేర్కొన్నారు.




# 'బ్యాక్ టు యాక్షన్'

(మొదటిపేజీ తరువాయి)

మొదటి 100 రోజుల్లో చేయాల్సిన పనులు సహా.. దేశంలో హీట్వేవ్ పరిస్థితులపై కీలక చర్చలు జరపనున్నారు.

**మోదీ.. బ్యాక్ ఇన్ యాక్షన్..**

జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరగనుంది. ఈ నేపథ్యంలో జరిగే వార్షిక ఈవెంట్ సెలబ్రేషన్స్ సన్నాహకాలను ఫైనలైజ్ చేయనున్నారు మోదీ. 'భూమి పునరుద్ధరణ, డిసెర్టిఫికేషన్, కరవు' థీమ్తో ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరగనుంది. ఈ ఈవెంట్ని సౌదీ అరేబియా హోస్ట్ చేయనుంది.

ఇక ఆదివారం మోదీ చేపట్టనున్న సమావేశాల్లో.. హైలైట్ ఒకటి ఉంది. లోక్ సభ ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత వెలువడిన ఎగ్జిట్ పోల్స్లో.. మోదీ మళ్లీ ప్రధాని అవుతారని అంచనాలు మరింత పెరిగాయి. ఈ నేపథ్యంలో.. అధికారంలోకి వచ్చిన మొదటి 100 రోజుల్లో చేయాల్సిన పనులపై తన టీమ్తో ఆదివారమే కీలక చర్చలు జరపనున్నారు మోదీ. ఇది అనేక గంటల పాటు జరుగుతుందని తెలుస్తోంది. ఏ లక్ష్యాలు పెట్టుకోవాలి? ఎలాంటి యాక్షన్ ప్లాన్ ఎంచుకోవాలి? వంటివి ఈ సమావేశంలో చర్చించనున్నారు. : ఎన్నికల క్యాంపైనింగ్లోకి అడుగుపెట్టే ముందు.. తన సీనియర్ దౌత్యవేత్తలతో చర్చించారు మోదీ. మోదీ3.0కి సిద్ధంగా ఉండాలని.. ప్రభుత్వంలోకి వచ్చిన మొదటి 100 రోజుల్లోనే పలు కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. అందుకు తగ్గట్టుగా రెడీ అవ్వాలని సూచించారు. మరి.. 2024 లోక్సభ ఎన్నికల్లో గెలిస్తే.. మోదీ ఎలాంటి కీలక నిర్ణయాలు తీసుకుంటారో అని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

**లోక్సభ ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు..**

ఏప్రిల్ 19న ప్రారంభమైన లోక్ సభ ఎన్నికల ఏడు దశల మారథాన్ పోలింగ్ ప్రక్రియ జూన్ 1 శనివారంతో ముగిసింది. జూన్ 1న ఎన్నికల పోలింగ్ ముగిసిన తరువాత, శనివారం సాయంత్రం 6.30 నుంచి వివిధ సంస్థలు, న్యూస్ చానళ్లు తమ ఎగ్జిట్ పోల్స్ అంచనాలను వెల్లడించాయి. వాటిలో ఇండియా టుడేయాక్సిస్ మై ఇండియా, ఏబీపీ సీఓటర్, న్యూస్ 24టుడేస్ చాణక్య, రిపబ్లిక్ టీవీ పీఎంఏఆర్క్యూ మ్యాట్రిజ్, టైమ్స్ నౌ బుల్స్ ఐ, ఎన్డీటీవీ ఇండియా జన్ కీ బాత్, టీవీ9 భారతవర్ష్ పోల్స్ట్రాట్ తదితర జాతీయ న్యూస్ ఛానళ్లు, ఏజెన్సీలు ఉన్నాయి. 2024 లోక్సభ ఎన్నికల్లో బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే ఘన విజయం సాధిస్తుందని రిపబ్లిక్ టీవీ పీ మార్క్ నిర్వహించిన ఎగ్జిట్ పోల్ అంచనా వేసింది. ఎన్డీయే కు 359 సీట్లు, ఇండియా కూటమికి 154 సీట్లు, ఇతరులకు 30 సీట్లు వస్తాయని పేర్కొంది. అలాగే, ఇండియా న్యూస్

డీ డైనమిక్స్ ఎగ్జిట్ పోల్స్ అంచనాల ప్రకారం ఎన్డీయేకు ఈ ఎన్నికల్లో 371 స్థానాలు, ఇండియా కూటమికి 125 సీట్లు వస్తాయి. పూర్తి వివరాల కోసం ఇక్కడ క్లిక్ చేయండి.

# రాష్ట్ర గీతాన్ని ఆవిష్కరించిన సీఎం

తెలంగాణ వ్యాప్తంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం

న్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్.. పతాకావిష్కరణ చేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ వేడకలు ఘనంగా జరుగుతున్నాయి. నేటితో తెలంగాణ ఏర్పడి పదేళ్లు పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా గన్ పార్క్లోని అమరవీరుల స్థూపం వద్ద సీఎం రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు పాల్గొన్నారు. అనంతరం సీఎం పరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన వేడుకలకు హాజరయ్యారు. అక్కడ జాతీయ పతాకావిష్కరణ చేసిన అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.

అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతాన్ని సీఎం ఆవిష్కరించారు. తెలంగాణ కవి అందె శ్రీ రచించిన ఈ గేయాన్ని ప్రముఖ సినీ దర్శకుడు కీరవాణి స్వరపరిచిన విషయం తెలిసిందే. అనంతరం కాంగ్రెస్ అగ్రనేత్రి సోనియా గాంధీ వీడియో సందేశం ద్వారా తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సొంత రాష్ట్రం కాంగ్రెస్ ఇచ్చిందన్నారు. తెలంగాణ ప్రజల కళలు నెరవేర్చడం తక్షణ కర్తవ్యంగా తాము భావించామని చెప్పారు. తెలంగాణ ప్రజల ఆశయాలను నెరవేర్చడంలో కాంగ్రెస్ వెనుకడుగు వేయదని సోనియా తన వీడియో సందేశంలో పేర్కొన్నారు. అనంతరం మాట్లాడిన సీఎం రేవంత్.. ఈరోజు నాలుగు కోట్ల ప్రజల హృదయాలు ఆనందంతో ఉప్పొంగే పర్వదినం అన్నారు. తెలంగాణ అస్తిత్వానికి, ఆత్మగౌరవానికి పట్టాభిషేకం జరిగి దశాబ్ద కాలం పూర్తయిందని చెప్పారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరులకు ఈ సందర్భంగా నివాళి అర్పిస్తున్నానని అన్నారు. ఆరు దశాబ్దాల మన కలను నిజం చేసిన నాటి ప్రధాన మంత్రి శ్రీ



మన్మోహన్ సింగ్,

నాటి యూపీఏ ఛైర్ పర్సన్ శ్రీమతి సోనియాగాంధీలకు తెలంగాణ సమాజం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ.. అందరికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దశాబ్ది ఉత్సవాల శుభ సందర్భంలో... అమరుల ఆశయాలు, ప్రజల కలలు నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుందన్నారు. 1.సాంస్కృతిక పునరుజ్జీవనం, 2.ఆర్థిక పునరుజ్జీవనం అని.. ఈ రెండు ఇప్పుడు తెలంగాణ భవిష్యత్ నిర్మాణానికి కీలకాంశాలని చెప్పారు. ఆ దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందని రేవంత్ వెల్లడించారు. సీఎం ప్రసంగం అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు పతకాలు అందజేశారు. అంతకు ముందు సీఎం రేవంత్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. 'బిగించిన పిడికిలి లెక్క ఉంటుంది తెలంగాణ.. ఆ పిడికిలి విప్పిచూస్తే.. త్యాగం.. ధిక్కారం..పోరాటం కనిపిస్తాయి. ఆ స్ఫూర్తితో.. ఈ దశాబ్ధ ఉత్సవాల వేళ.. "పిడికిలి" బిగించి సంకల్పం తీసుకుందాం..ప్రపంచంతో నా తెలంగాణ పోటీ పడుతుందని..విశ్వ వేదికపై సగర్వంగా నిలబడుతుందని.. అందరికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు.' అని సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.

# అవి గుర్తుకు వస్తే దుఃఖం వస్తుంది: కేసీఆర్




బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దిశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ భవన్‌లో ఈ నిర్వహించిన ఈ వేడుకలకు మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత కేసీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆయన.. తెలంగాణ ఉద్యమ రోజులను స్మరించుకున్నారు. ఈ రోజు ఉద్విగ్నభరితమైన రోజు అని పేర్కొన్నారు. తెలంగాణను, తెలంగాణ ప్రజలను ఎలా గోస పెట్టారో వివరించారు. కొందరు తెలంగాణ నినాదం ఎత్తుకొని మధ్యలోనే కాడి పడేశారని కేసీఆర్ అన్నారు. శాసనసభలో తెలంగాణ పదమే అనొద్దని నిషేధం పెట్టారని గుర్తు చేశారు. ముల్కీ రూల్స్ రద్దు చేసినా.. దిక్కు మొక్కు లేదన్నారు. నాడు కాంగ్రెస్‌లో 11 ఎంపీలు గెలిచినా ఇందిరాగాంధీ కనికరించలేదని గుర్తు చేశారు కేసీఆర్.

అలాంటి సమయంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ కోసం పని చేశారుని.. ఆయన పోరాట స్ఫూర్తిని కేసీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ కోసం కేసీఆర్ లాంటివారు ఎప్పటికైనా రాకపోతారా అని జయశంకర్ ఎదురు చూశారని.. ఇదే విషయాన్ని అనేకసార్లు తనతో చెప్పినట్లు కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ కోసం చివరి వరకు నిలబడాలని జయశంకర్ తనతో చెప్పారన్నారు. ఆనాడు కాంగ్రెస్, టీడీపీ నేతలు వాళ్ల స్వార్థం కోసం పని చేశారని.. తెలంగాణ కోసం ఎవరూ స్పందించలేదన్నారు.

తెలంగాణ నేతలు సీఎం అయితే పూర్తి కాలం పదవిలో ఉండకుండా మధ్యలోనే దించేశారని కేసీఆర్ గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వాన్ని సైతం తన చేతిలో పెట్టుకున్న పవర్ ఫుల్ సిఎం ఉన్న సమయంలో తాను ఉద్యమ బాటపట్టానని కేసీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ వస్తేనే తెలంగాణ రైతులకు న్యాయం జరుగుతుందని తాను భావించానన్నారు. నాడు సుద్దాల అశోక్ తేజకు తెలంగాణ పాట రాయరాకపోతే.. తానే చెప్పి రాపించానని గుర్తు చేశారు. ఆరోజులు గుర్తుకు వస్తే దుఃఖం వస్తుందని కేసీఆర్ ఉద్వేగానికి గురయ్యారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తమకు ఆఫీస్ ఇస్తే ఆయన ఇల్లు కూలగొట్టారన్నారు. అనేక ప్రయాసలతో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని.. గులాబీ జెండాది 20ఏళ్ల ప్రస్థానం అని కేసీఆర్ పేర్కొన్నారు.

రేవంత్‌పై పరోక్ష విమర్శలు..

మోకాలు ఎత్తులేని వాడు కూడా బీఆర్ఎస్ ను ఖతం చేస్తా అంటున్నాడని.. బీఆర్ఎస్‌ను ఎవరూ ఖతం చేయలేరని కేసీఆర్ అన్నారు. అసెంబ్లీలో ఓడామని.. తాను మళ్లీ బస్సు యాత్ర మొదలు పెట్టగానే తెలంగాణ గర్జించిందన్నారు. ఇప్పుడు వచ్చేవి టెంపరరీ సెట్ బాక్స్ అని.. తమకంటే ముందు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ ఖతం అయ్యిందా? అని కేసీఆర్ ప్రశ్నించారు. రేపు అధికారంలోకి రాబోయేది మళ్లీ బీఆర్ఎ స్ పార్టీనే అని కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. అడ్డగోలు హామీలతో అప్పుడప్పుడు భ్రమిస్తారన్నారు. ఆ కారణంగానే మొన్నటి ఎన్నికల్లో 1.8 శాతం ఓట్ల తేడాతో ఓడిపోయామని పార్టీ శ్రేణులకు చెప్పారు.

ఎర్రి మొర్రి చర్యలు..

ప్రభుత్వం వేస్తున్న ఎర్రి మొర్రి చర్యలతో ఆశ్చర్యం కలుగుతోందని కేసీఆర్ ఫైర్ అయ్యారు. ప్రభుత్వ అసమర్థత అర్థం కావడం లేదన్నారు. హరీష్ రావు వల్లనే కరెంట్ కట్ అవుతుందని సీఎం స్థాయి వ్యక్తి మాట్లాడుతున్నారని.. ఈ రాష్ట్రానికి సీఎం హరీష్ రావా? లేక రేవంత్ రెడ్డినా? అని కేసీఆర్ ప్రశ్నించారు. సీఎం స్థాయి వ్యక్తి అలా మాట్లాడతారా? అని నిలదీశారు. రైతు బంధు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. అందుకే ప్రజలు ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి అంటున్నారని.. ప్రభుత్వానికి స్టెప్ డౌన్ స్టార్ట్ అయిందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి దాన్ని చిల్లర రాజకీయం చేస్తోందని విమర్శించారు. కల్లు దుకాణాల మీద దాడులు చేస్తూ గీతా కార్మికులను బతికనివ్వడం లేదన్నారు. తాము ఉండగా వేసిన దళిత బంధు డబ్బులు ఫ్రీజ్ చేశారని కేసీఆర్ ఆరోపించారు. అనతికాలంలోనే ప్రభుత్వం అప్రతిష్ఠ పాలైందన్నారు.

ఫలితాలపై కేసీఆర్ స్పందన..

పార్లమెంట్ ఫలితాలు ఎలా వస్తాయో చూద్దామని కేసీఆర్ అన్నారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ గెలిపించిన జిల్లా నేతలకు అభినందనలు తెలియజేశారు. వరంగల్, నల్గొండ ఎమ్మెల్సీ కూడా తమ పార్టీ రాకేష్ రెడ్డి మొదటి రౌండ్‌లోనే గెలుస్తున్నారని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎగ్జిట్ పోల్స్ పెద్ద గ్యాంబ్లింగ్ అని.. ఫలితాలు ఎలా వచ్చినా కృంగిపోమన్నారు. మహబూబ్‌నగర్ సీఎం సొంత జిల్లా అని.. అక్కడే తాము గెలిచామని చెప్పారు. గెలిస్తే పొంగిపోము, ఓడితే కృంగిపోము అని స్పష్టం చేశారు. ఫలితాలతో ఆగం ఆగం కావొద్దని.. సమీప భవిష్యత్‌లో మళ్లీ పాలన భాధ్యత మన భుజాల మీదకే వస్తుందని పార్టీ శ్రేణుల్లో భరోసా నింపారు కేసీఆర్.

అన్నీ కొండెంగ చేష్టలు..

సీఎం, మంత్రుల కొండెంగా చేష్టల వల్ల రాష్ట్రంలో కరెంట్ కోతలు ఏర్పడుతున్నాయని కేసీఆర్ విమర్శించారు. కొత్త ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క కొత్త పాలసీ తీసుకురాలేదన్నారు. ఇదే సమయంలో ప్రభుత్వ లోగో మార్పు అంశంపై కేసీఆర్ స్పందించారు. ఏ నిర్ణయం తీసుకున్నా తాము సమిష్టిగా తీసుకున్నామన్నారు. నూతన ఉద్యమ పంథా కార్యాచరణ త్వరలో ప్రకటించుకుని ముదుకు వెళ్తామని స్పష్టం చేశారు. పార్టీ ఆవిర్భావ వేడుకలు రెండు రోజులు నిర్వహిస్తామని.. చివరి శ్వాస వరకు నేను తెలంగాణ కోసం పని చేస్తానని అన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం.

-జెండా ఎగరవేస్తున్న ఎంపీపీ...

ప్రజా గొంతుక న్యూస్ నర్మెట్ట //

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక నర్మెట్ట మండల ప్రజాపరిషత్ ఆవరణలో ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని 10 సంవత్సరాలు పూర్తి అయినా సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రజల స్వప్నం సాకరమైన రోజు ఈ రోజు , ఎన్నో యేండ్ల కల, స్వరాష్ట్ర సాధనకై తొలి దశ ఉద్యమం తెలంగాణ రైతంగా సాయుధ పోరాటం మొదలు కే.సి.ఆర్ సారథ్యంలో మలి దశ ఉద్యమం వరకు పరాయి పాలనలో ఎన్నో వివక్షలకు గురై, ఆత్మ గౌరవం కొరకు, స్వపరిపాలన కొరకు రాష్ట్ర సాధన కొరకు ప్రాణ త్యాగం చేసిన అమరులకు పాదాభివందనాలు చేస్తూ... ఈ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు అమరుల ఆశయాల సాధనకై కృషి చేయాల్సిన అవసరం ఉందని, రానున్న రోజుల్లో రాష్ట్ర అభివృద్ధి విషయంలో , రాష్ట్ర హక్కుల విషయంలో అందరం భాధ్యతగా ఉండాలని అన్నారు. రాష్ట్రంలోని అన్ని మతాల వారికి, అన్ని కులాల వారికి మరియు నిరుపేద, పేద - మధ్య తరగతి మరియు అగ్రవర్ణ పేదల కుటుంబాలకు అందాల్సిన సంక్షేమం విషయంలో, వారికి జరగాల్సిన అభివృద్ధి విషయంలో అందరికి న్యాయం జరగాలని అప్పుడే స్వరాష్ట్ర సాధనకు పాలకులు , అధికారులు న్యాయం చేసిన వారవుతారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్ నాయక్, %వీ.=.ా% మహిపాల్ రెడ్డి, ఇంచార్జి ఎం.పీ.డీ.ఓ అరవింద్ చౌదరి, నర్మెట్ట -2 ఎంపీటీసీ ముక్కెర యాదమ్మ రామస్వామి, ఏ.పీ.ఎం రవి, %ూా.తీ.అ% సాయిబాబా, జూనియర్ అసిస్టెంట్ రవిచంద్ర , %దీ=ాఎ% మండల అధ్యక్షులు ఎల్లబోయిన నరేష్, నాయకులు పన్నీరు అరవింద్, %ఎ.ఎ% లు యాదయ్య, కుమార్, %జ.ూా% లు, మహిళా సంఘాల వారు, సిబ్బంది రమేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో అమ్రాబాద్ పంచాయతి సెక్రటరీ పి. మల్లేష్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

అమ్రాబాద్ సమగ్ర అభివృద్దే లక్ష్యంగా అందరి సహకారంతో ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని అమ్రాబాద్ పంచాయతి సెక్రటరీ పి. మల్లేష్ పేర్కొన్నారు.ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపరచడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలను మండలంలో పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు. మండల సర్వతో ముఖాభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

అనంతరం అక్కడ జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. తెలంగాణ సాధించిన ఘనతను నలదిక్కులా చాటేలా, ప్రత్యేక రాష్ట్రం ద్వారా ప్రజల జీవితంలో వచ్చిన మార్పు తెలియజేసేలా ఘనంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరులకు నివాళులర్పిస్తున్నానని పేర్కొన్నారు. ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలితంగా దశాబ్దాల కల నెరవేరిందని తెలిపారు. స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ అనిల్, మండల స్థాయి అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణాపూర్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ :





మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలో ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం.కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు జెండా ఆవిష్కరించినారు తెలంగాణ రాష్ట్రం. ఇచ్చిన సోనియాగాంధీ చిత్రపటంకి పాలాభిషేకం చేసినారు రాజీవ్ చౌక్ వద్ద బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపతి రాజయ్య జండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.ఎన్నో ఏళు ్లగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు శ్రమించి దశబ్దాల కల అయిన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న మధుర స్మృతులను గుర్తుతెచుకుంటూ, అమరులైన వీరుల ప్రాణ త్యాగలను ఘనంగా స్మరించుకుంటూ రామాలయం.అమర వీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చం ఉంచి ఘన నివాళి అర్పించినారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ చైర్ పర్సన్, జంగం కల.వైస్ చైర్మన్, ఎర్రం విద్యాసాగర్ రెడ్డి.కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు అబ్దుల్ అజిద్ అనుబంధ సంఘాల నాయకులు,మహిళా నాయకురాల్లు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమర వీరుల త్యాగఫలం తెలంగాణ రాష్ట్రం

-కమలాకర్ ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్




ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితమే ప్రస్తుత తెలంగాణ రాష్ట్రం అని స్థానిక సెయింట్ మేరీస్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల సీనియర్ తెలుగు ఉపాధ్యాయులు కమలాకర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన జాతీయ జెండావిష్కరణ చెసినానంతరం పాఠశాల సిబ్బంది తో కలిసి జాతీయగీతాలాపనతోపాటు తెలంగాణ గీతం ఆలపించి జెండవందనం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ పోరాట వీరులను స్మరించుకున్నారు. కార్యక్రమంలో స్వీట్లు పంపిణీ చేసి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపు కున్నారు. పాఠశాల ఇంచార్జ్ కరస్పాండెంట్ ఫాదర్ జోసెఫ్ సిబందితోపాటు ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది అంజూరాణీ, జే స్వప్న, ప్రతిభ,స్వప్న,సంధ్య,వ్యాయామ ఉపాధ్యాయులు ప్రవీణ్,రాకేష్,మాలిక్,సంపత్,రోహిత్(అభి), రాము,శ్రావణ్ లు పాల్గొన్నారు.

## ఆకలి తీర్చడమే సాంప్రదాయంగా పెట్టుకున్న, లయన్ నీలి ప్రకాష్





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

మీకోసం మేమున్నాం టీ నిర్వహిస్తున్న వారాంతపు ప్రతీ ఆదివారం అన్నదానం 132 వ వారం కార్యక్రమంలో భాగంగా.సప్పా శీతారావమ్మ జ్ఞాపకార్థం, వారి కుటుంబ సభ్యులు సత్తిబాబు మీసాల అమ్మాయి %డ% అల్లుడు కుటుంబం పంపిన 5,000 /వితరణతో. చర్ల గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 300 మందికి ఉచిత భోజనాలు పంపిణీ చేయడం జరిగింది. వేసవికాలం చివరి ఆదివారాలు కావడంతో ఆకలితో వచ్చే జనం బాగా పెరిగారు.దాతలు కూడా పెద్ద మనసుతో స్వీట్స్ పంపిణీతో పాటూ, అందరికీ అన్నం సరిపడే విధంగా అన్నదానం చేయడం ఎంతో సంతోషదాయకం.పేదవారి ఆకలి తీర్చడమనే సాంప్రదాయం ఎంతో ఔన్నత్యంతో మరియు మానవత్వంతో కూడుకున్నదని చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కొంగూరు నర్సింహారావు మాష్టారు, ముమ్మనేని అరవింద్,దొడ్డి రమణారావు, సూరిబాబు,ఉమ్మలేటి మల్లికార్జునరావు,మర్ల రాజా, తదితరులు తమ సేవలందించారు.

## చర్ల లోఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





మలి ఉద్యమ నాయకురాలు బీర జయమ్మ,,,,

తెలంగాణ రాష్ట్ర అవతరణదినోత్సవాన్ని మండలంలోని ప్రభుత్వ,ప్రవేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ చర్ల లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలవేసి జాతీయ పతాకాన్ని తెలంగాణ మలిఉద్యమ నాయకురాలు బీర జయమ్మ ఎగురవేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ నాయకురాలు బీర జయమ్మను స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ సభ్యులు మలి ఉద్యమం లో బీర జయమ్మ పాల్గొన్నారని, తెలంగాణ సాధన కోసం విశేష కృషి చేశారని అలాంటి వారిని సత్కరించుకోవడం ఆనందంగా ఉందని స్వేచ్ఛ క్లబ్ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం అందరికీ మిఠాయిలు పంచడం జరిగింది.

## జిల్లా పరిషత్ కార్యాలయంలో జెండా ఎగురవేసిన చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి



ప్రజా గొంతుక న్యూస్:

మంచిర్యాల ఆదివారం జిల్లా పరిషత్ కార్యాలయంలో. జిల్లా పరిషత్ చైర్పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి.జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలంగాణ తల్లి ప్రొఫెసర్ జయశంకర్ రావు గారి చిత్రపటానికి పూలమాలవేసి, జాతీయ జెండాని ఆవిష్కరించినారు.ఈ కార్యక్రమంలో సి.ఈ.ఓ.గణపతి, సి.సి బాలకిషన్, సూపర్డెంట్ సత్యం ,మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## వచ్చిన తెలంగాణ సంపద కొంతమంది జేబుల్లో చేరింది



- కలవెన శంకర్సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

ప్రజా గొంతుక న్యూస్ :

మంచిర్యాల ఆదివారం.తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ఎగరవేసినారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రం కోసం సుమారు 12 వందల మంది విద్యార్థి యువకుల బలిదానాల తోటి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు చేసుకోవడం జరిగినది మన రాష్ట్రం మనకు కావాలని మన ఉద్యోగాలు మనకు కావాలని మన నీళ్లు మనకు కావాలని నిధిలో నీళ్లు నియామకాలు కావాలని ప్రత్యేక రాష్ట్రం కొరకు సబ్బండ వర్గాలు సకల జనుల సమ్మె చేసి ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకోవడం జరిగినది రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత తెలంగాణ సంపాదన కొంతమంది చేతుల్లోకి వెళ్లడం జరిగినది నూతనంగా ఏర్పడినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కొరకు ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీల కొరకు సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా పారదర్శకంగా అందరికీ చేరువాయే విధంగా ప్రజాపాలన కొనసాగాలని విద్యా వైద్యం ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని అప్పులు లేని రాష్ట్రముగా ఉండాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారుసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుమేకల దాస్, బీమా నాథుని సుదర్శన్, ఖలీందర్ ఆలీఖాన్, లింగం రవి,జిల్లా సమితి సభ్యులు మిర్యాల రాజేశ్వరరావు,కుంచాల శంకరయ్య,ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వి బీ రావు, రాజేశం, మామిడి పేల్లి.శ్రీనివాస్,ఏఐవైఎఫ్.నాయకులు ,మహేష్ తదితరులు పాల్గొన్నారు,

## కోర్టు ఆవరణలో రాష్ట ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.





ప్రజా గొంతుక న్యూస్ /సుల్తానాబాద్

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం సుల్తానాబాద్ కోర్టు ఆవరణలో పెద్దపల్లి జూనియర్ సివిల్ జడ్జి, సుల్తానాబాద్ ఇంచార్జీ జడ్జి కే. రాణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ జడ్జి దుర్గం గణేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, ఏజీపీ మేకల తిరుపతి రెడ్డి, సిఐ సుబ్బా రెడ్డి, సుల్తానాబాద్ , శ్రీరాంపూర్ ఎస్ ఐ లు శ్రవణ్ కుమార్, ఓంకార్ లతో పాటు పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర11వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి //షేక్ షాకీర్ //నల్గొండ జిల్లా//

నాగార్జునసాగర్ నియోజకవర్గం// హాలియా మున్సిపాలిటీ//



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ%శీ% 11వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా హాలియా పట్టణంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించిన నాగార్జునసాగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## హాలియా పురపాలక సంఘం కార్యాలయం లోతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్ // నల్లగొండ జిల్లా//

నాగార్జున సాగర్ నియోజక వర్గం// హాలియా మున్సిపాలిటీ //

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో త్రివర్ణ పతాకావిష్కరణ చేసిన హాలియ మున్సిపాలిటీ చైర్ పర్సన్ యడవల్లి అనుపమనరేందర్ రెడ్డి ఇట్టి పతాకావిష్కరణ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం డి మున్వర్ అలీ గౌరవ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, పుర ప్రముఖులు, ఇతర డిపార్ట్మెంట్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ అమరవీరులను స్మరించుకోవడం జరిగింది.

## జాతీయ జెండా ఆవిష్కరించిన నందికొండ మున్సిపాలిటీ కమిషనర్ చైర్పర్సన్



ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్ //నల్లగొండ జిల్లా//నాగార్జున

సాగర్ నియోజక వర్గం// నందికొండ మున్సిపాలిటీ //

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం 11వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హిలకాలనీ నందికొండ మున్సిపాలిటీ కార్యలయంలో ఏర్పాటుచేసిన జెండాను ఆవిష్కరించిన మున్సిపాలిటీ కమిషనర్ ,చైర్మన్

చైర్మన్ మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ నెరవేరిన రోజు, రాష్ట్ర సాధనకై ఎన్నో పోరాటాలు,మరెన్నో ప్రాణత్యాగాలు. బ్రతుకు కోసం,భాష యాస కోసం.ఆలు పెరగక సాగిన సమరంలో తమ ప్రాణాలను తృణప్రాయంగా అంకితం ఇచ్చిన అమరవీరులను స్మరిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు.. తెలియజేశారు ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి విక్రమ్,స్థానిక కౌన్సిలర్లు 9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ ,10వ వార్డు కౌన్సిలర్ తిరుమల కొండ మోహన్ రావు ,1వ వార్డు కౌన్సిలర్ రమావత్ మంగతా నాయక్,3వ వార్డు కౌన్సిలర్ దేగల నాగశిరీష మోహన్ నాయక్ , 5వ వార్డు కౌన్సిలర్ హీరేకర్ రమేష్ జీ గారు, 7వ వార్డు కౌన్సిలర్ నిమ్మల ఇంద్ర కాంగ్రెస్ పార్టీ మహిళలు కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## వలిగొండలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



జూన్ 2 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి:

వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు మారగొని శ్రీనివాస్ గౌడ్.అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి.ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అనేక బలిదానాల తోటి త్యాగాల తోటి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని కానీ గత ప్రభుత్వం ఉద్యమకారులను అమరులను గుర్తించలేదని ప్రస్తుత ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు వలిగొండ ఎంపీటీసీ పలుసం. రమేష్. తుర్కపల్లి ఎంపీటీసీ. తుమ్మల వెంకట్ రెడ్డి. శీలం స్వామి. బత్తిని రవి. ఉద్యమకారుల ఫోరం. నాయకులు మల్లం వెంకటేశం .జోగు అంజయ్య చౌటుప్పల్ మండల అధ్యక్షులు గట్టు సుధాకర్ రామన్నపేట మండల అధ్యక్షులు నోముల శంకర్ మంటి రమేష్ మంటి లింగయ్య మంటి శంకర్ శ్రీనివాసచారి కదిరేని స్వామి .పబ్బు.స్వామి.కే బాబు. ఈతప మల్లేశం. బల్గూరి నరేష్ రెడ్డి. అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పై దాడి

ప్రజా గొంతుక న్యూస్,



మంచిర్యాల పట్టణం: భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పట్టణ ప్రధాన కార్యదర్శి గడప రాకేష్ పై ఆదివారం కొందరు దాడి చేసి, ఆయన కారును కూడా ధ్వంసం చేశారు. దాడిలో గాయపడ్డ రాకేష్ ప్రస్తుతం ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దాడి విషయమై ఆయనను వివరణ కోరగా..తాను హైటెక్ సిటీలోని జీహెచ్ఆర్ అపార్ట్ మెంట్ సమీపంలో నివాసం ఉంటానని, రోజు లాగానే ఉదయం జిమ్ కు కారులో వెళ్తుండగా.. మంచిర్యాల ఎమ్మెల్యే నివాసానికి సమీపంలో 100 ఫీట్ల రోడ్డులో వెనుక నుండి ఓ వ్యక్తి బైక్ తో తన కారును ఢీకొట్టాడని, ఏమైందో అని కారు దిగి చూసే సరికి కారు వెనుక భాగంలో డ్యామేజ్ అయ్యిందని, అంతలోనే ముందు నుంచి మరో 15 బైక్ లపై కొంత మంది వచ్చి తనను రౌండ్ అప్ చేసి బేస్ బాల్ స్టిక్స్, ఇనుప రాడ్లతో దాడి చేయడంతో పాటు తన కారును కూడా పూర్తిగా ధ్వంసం చేశారని తెలిపారు.మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు హైదరాబాద్ లో బీఆర్ఎస్ పార్టీ మీటింగ్ లో ఉండగా విషయం తెలిసిన వెంటనే మంచిర్యాల లోని ప్రైవేట్ ఆసుపత్రిలో ఉన్న గడప రాకేష్ ను కలిసి విషయం తెలుసుకున్నారు. విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు రాకేష్ తెలిపారు.

## 12 కేజీ ల గంటను విరాళంగా అందజేసిన శంషాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షులు బొబ్బిలి.మనోజ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో





రాజేంద్ర నగర్ /, జూన్ 02(ప్రజా గొంతుక )

ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేస్తామని శంషాబాద్ టౌన్ మున్సిపాలిటీ ముదిరాజ్ సభ్యులు స్పష్టం చేశారు. శంషాబాద్ పాత పోలీస్ స్టేషన్ గొల్లపల్లి రోడ్డు లో వై ఎన్ ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం సభ్యులు అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో 12 కేజీల గంటను ఆలయ అభివృద్ధికి విరాళంగా అందజేశారు.దీంతో ఆలయ కమిటీ సభ్యులు దాతలను అభినందించి సత్కరించారు. ఆలయాన్ని సుందరీ కారణంగా తీర్చిదిద్దేందుకు మరింతమంది దాతలు ముందుకు వచ్చి దేవాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. దేవాలయాలు ఆధ్యాత్మికత తో అందర్నీ సన్మార్గంలో నడిపిస్తుందని అలాంటి ఆలయాలకు మౌలిక వసతుల కల్పన కొరత ఏర్పడకుండా మానవత దృక్పథంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాలి బొట్టు రాము ముదిరాజ్, బొబ్బిలి. దీపక్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ కోసం పోరాడి అమరులైన అమరవీరులకు ఘన నివాళి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ఆరు దశాబ్దాల పోరాటంతో సాదించుకున్న తెలంగాణలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెవిలియన్ గ్రౌండ్ నందు జాతీయ జెండాను వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి కొండమీద వెంకట్ ఆవిష్కరణ చేశారు.అనంతరం అమరవీరుల స్థూపం వద్ద వాకర్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాకం శ్యామ్ బాబు అద్యక్షతన వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తెలంగాణ అమరవీరులకు స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం తాళ్లూరి వేణు, మచ్చా లక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రం కోసం సుమారు12 వందల మంది విద్యార్థి యువకుల బలిదానాల తోటి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు చేసుకోవడం జరిగిందని మన రాష్ట్రం మనకు కావాలని మన ఉద్యోగాలు మనకు కావాలని మన నీళ్లు మనకు కావాలని. ప్రత్యేక రాష్ట్రం కొరకు సంపన్న వర్గాలు సకల జనుల సమ్మె చేసి ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకోవడం జరిగిందని రాష్ట్రం ఏర్పాటు తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏ ఆకాంక్ష కోసమే రాష్ట్రాన్ని సాదించారో అది పరిపూర్ణం కాలేదని సంపూర్ణం చేయడం కోసం ప్రజలు ప్రజాస్వామిక వాదులు పోరాడాల్సిన కర్తవ్యం మిగిలే ఉందన్నారు.తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని అప్పులు లేని రాష్ట్రంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మంద వెంకటేశ్వర్లు,శంకర్ కోటయ్య, నర్సింహారావు,వెంకట్ బాబు,పాషా, బాబు,అంబాలా వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి,విజయకుమార్,శైలంద్ర, సత్యవతి,రమ,సబిత,సురేఖ రాజ్యలక్ష్మీ, ఉచిత కరాటే శిక్షణ పోందుతున్న పిల్లలు,తదితరులు పాల్గొన్నారు.

## ఊరు వాడ ఘనంగా దశాబ్ది దినోత్సవ వేడుకలు



కార్యాలయాలపై జాతీయ పతకాల ఆవిష్కరణ

జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న పంచాయతీ కార్యదర్శి మహేష్

ప్రజా గొంతుక /జూన్ 02/రంగా రెడ్డి జిల్లా బ్యూరో

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది దినోత్సవ వేడుకలు మాడ్గుల మండలం లోని అన్ని గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ కార్యాలయాలు ముస్తాబయ్యాయి. స్వరాష్ట్ర వేడ కలకు కార్యాలయాలను శోభాయమానంగా అలంకకరించారు. వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అదికారులు, వివిద పార్టీ నాయకులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.మాడ్గుల, మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయితీల పరిధిలో ఆది వారం జాతీయ జెండాల ఆవిష్కరణ చేశారు. మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు, మండల పరిషత్, తహాసీల్దార్, గ్రామ పంచాయితీ, పోలీస్ స్టేషన్లో . అన్ని గ్రామ పంచాయితీ, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలపై రాష్ట్ర ఆవిర్భావ దినం సందర్భంగా అధికారులు జెండా ఆవిష్కరణ చేశారు. మాడ్గుల మండలం నల్లవారి పల్లి గ్రామం లో పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి మహేష్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయురాలు మహాముద బేగం, ఉపాధ్యాయులు సత్యనారాయణ, జీవిత,అంగన్వాడీ ఉపాధ్యాయురాలు పద్మ,నాయకులు మారుపాకుల సత్యనారాయణ, కనుగుల సత్యం, కలకొండ రాజేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు





## -అమరవీరులకు నివాళులు అర్పించిన ఏరియా - జియం ఎం. షాలేం రాజు

ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) జూన్ 2 /:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియాలో 10వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం 8.15గంటలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు రుద్రంపూర్ మార్కెట్ సెంటర్ నుండి అమరవీరుల స్తూపం వరకు తెలంగాణ రన్ మొదటిగా ప్రారంభించడం జరిగింది అనంతరం అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. అలాగే తెలంగాణ తల్లికి, డా.బిఆర్ అంబేడ్కర్ మరియు ప్రొ.జయశంకర్ కి పూల మాలలు వేసి అలంకరించారు. అంతకు ముందు గనులపై మరియు డిపార్ట్మెంట్లలో పిఓలు, ఏజెంట్, మైన్/డిపార్ట్మెంట్ అధిపతులు జాతీయ పతాక ఆవిష్కరణ చేసి మరియు జాతీయ గేయాన్ని ఆలపించారు.

అదే విధంగా ఉదయం 8.50 నిమిషాలకు ప్రగతివనం ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ%ౌ% ముందుగా తెలంగాణ రాష్ట్రం సాధించుకొని పది (10) సంవత్సరాలు పూర్తి చేసుకొని అభివృద్ధి పదంతో పదకొండవ (11) సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో మంది అమరవీరుల త్యాగఫలం వల్లే తెలంగాణ రాష్ట్రం సాకారమైనది అని అన్నారు. సి%డ%ఎండి ఎన్. బలరాం గారి దిశా నిర్దేశానుసారం మన రాష్ట్రంలోనే మన సంస్థ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందన్నారు అలాగే ప్రగతివనం నందు ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్ ను ప్రారంభించడం జరిగింది.

అదే విధంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి పది సంవత్సరాలు పూర్తి చేసుకొని పదకొండవ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా ప్రగతివనం రుద్రంపూర్ నందు సాయంత్రం ఏడు గంటల నుండి వివిధ రకాల సంస్కృతిక కార్యక్రమాలను అలాగే ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన తంగేళ్లపల్లి రమేష్, ఫిట్టర్, ఆర్.సి.హెచ్.పి ని సన్మానించడం జరిగింది. అలాగే సెంట్రల్ ఫంక్షన్ కార్పొరేట్ నందు ఉత్తమ ఉద్యోగిగా బానోత్ అశోక్ కుమార్, ఏపీ ఆపరేటర్ జే.వి.ఆర్.ఓ.సి.%××% ని సంస్థ చైర్మన్ చే సన్మానం జరుగునని తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం తో పాటు కొత్తగూడెం ఏరియా సేవా ప్రెసిడెంట్ శ్రీమతి జి మధురవాణి షాలేం రాజు , ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ వట్టికొండ.మల్లికార్జున్, ప్రాతినిధ్య సంఘం ఐ.ఎన్.టి.యు.సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, సింగరేణి అధికారుల సంఘం కొత్తగూడెం ఏరియా జనరల్ సెక్రెటరీ ఉపేందర్, అధికారులు సిహెచ్ రామకృష్ణ, కే హనా సుమలత, బి.రవీందర్, ఏం. శ్రీ రమేష్, బి.శివకేశవరావు, ఎస్.సదానందం, ఎన్ యోహాను, ఏం శ్రవణ్ కుమార్, ఎం మురళి, జి. సంఘమిత్ర, బి.తౌరియా, అనంతరామయ్య, వి శ్రీనివాస్, సేవా సెక్రటరీలు ఇతర అధికారులు మరియు జిఎం కార్యాలయ సిబ్బంది మరియు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.



మండల కేంద్రంలో జండా ఆవిష్కరణ



అమరవీరుల స్తూపం వద్ద ఘన నివాళులు

# ఘనంగా తెలంగాణ ఆవిర్భా వేడుకలు....



గోపాల్ నగర్ గ్రామంలో జెండావిష్కరణ



పడమటి కేశవపురం గ్రామంలో జెండా ఆవిష్కరణ

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు**

**తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మకు ప్రత్యేక ధన్యవాదాలు**

**బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి**

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు , బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ను, పట్టణ అధ్యక్షుడు మహాత్మ చారి, గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులతోకలిసిఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర కోసం ప్రాణాలు అర్పించిన ఉద్యమ కారులను, స్థూపం వద్ద స్మరించుకున్నారు. మండల అధ్యక్షుడి ఆదేశాల మేరకు పోచన్నపేట గ్రామంలో ఆకిరెడ్డి శ్రీధర్, పడమటికేశవాపూర్ గ్రామంలో చల్లా సంతోష్ రెడ్డి, పలు గ్రామాల్లో గ్రామ శాఖ అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా , మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన తల్లీ శ్రీమతి సోనియా గాంధీ కి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 6 గ్యారంటీ లలో 5 గ్యారంటీ లు అమలు , చేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి అభివృద్ధిపైఎంతచిత్తశుద్ధిఉందో ,నిరూపించుకుందన్నారు .అకాల వర్షాల కారణంగా దెబ్బ తిన్న పంట పొలాలకు ఎకరాకు 10 వేల నష్ట పరిహారం ఇచ్చి తడిచిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసి మాది రైతు ప్రభుత్వం అని నిరూపించుకున్నాం. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 34 వేల పై చిలుకు ఉద్యోగాలు ఇచ్చినం గ్రూపు 1 గ్రూప్ 2 మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి రాష్ట్రములో ఖాళీగా ఉన్న 12 వేల టీచర్ ఉద్యోగాలు చేపట్టబోతున్నం.

ప్రగతి భవన్ కంచెలు తొలగించి ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారం చేస్తున్నాం ప్రజా పాలన అందిస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని రాబోయే రోజుల్లో ఇంకా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకునేందుకు ముందుకు వెళ్తున్నాం అని వారు అన్నారు. ఈ సందర్భంగా ఎంపిటిసి పుష్ప బాలకిషన్, జంగిటి విద్యనాథ్ గిద్దెల రమేష్, చెరుకూరి శ్రీనివాస్, ఎద్దు హరీష్, నర్ర మహేందర్ రెడ్డి, దిడిగా రమేష్, దేవరకొండ రమేష్, గంగారబోయిన మహేందర్, ఎద్దు నాగయ్య, వల్లాల సత్యనారాయణ, చింతల కరుణాకర్ ,గంగరబోయిన ఐలయ్య, పోచన్నపేట గ్రామంలో నల్ల మహేందర్, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పోచన్నపేట గ్రామంలో జండా ఆవిష్కరణలో

## ప్రతాప్ నగర్,జేత్య తండా క్రీడాకారులకు క్రికెట్ కిట్ పంపిణీ



ప్రజా గొంతుక ప్రతినిధి /డిండి:

యువత క్రీడలో ఉత్సాహంగా పాల్గొనాలని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్ అన్నారు దేవరకొండ నియోజకవర్గం డిండి మండలం ప్రతాప్ నగర్, జెత్య తండా గ్రామ క్రీడాకారులకు క్రికెట్ కిట్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఇలా ప్రోగ్రామ్స్ చేయడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు ఈ సందర్భంగా విద్యార్థులకు,యువతకు ప్రజలకు ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్ ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వస్తున్నానని ఆయన తెలిపారు ప్రతి ఒక్కరూ చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్ నగర్ మాజీ సర్పంచ్ జర్పుల లక్ష్మి తిరుపతి నాయక్, జేత్యా తండా మాజీ సర్పంచ్ రామావత్ కేళి, కిషన్,మాజీ ఉప సర్పంచ్ వద్య రవి, సేవ్య, గొప్య,మండల సోషల్ మీడియా అద్యక్షులు గణేష్ రాథోడ్, ఏఐఎస్ఎఫ్ కార్యవర్గ సభ్యులు ప్రేమ్ కుమార్,ఎన్ ఎస్ యు ఐ డిండి పట్టణ అధ్యక్షులు అజయ్,రాజు ,అమృతి, సైదులు, మర్యాద మధు సూదన్ రెడ్డి, లోక్య,మల్లేష్ ,లక్ష్మణ్ ,మాత్య,సాములు, కుమార్,వెంకటేష్,సాయి, అనిల్,చందు,హన్మంతు, మధు,గణేష్,సత్యం,పండు యువకులు,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో





**-అమరవీరుల స్తూపం వద్ద మంచిర్యాల పట్టణ కమిటీ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో**

ప్రజా గొంతుక న్యూస్, మంచిర్యాల పట్టణం:

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆదివారం ఘన నివాళులు అర్పించి, అనంతరం తెలంగాణ తల్లికి పూలమాల వేసిన మంచిర్యాల పట్టణ కమిటీ అధ్యక్షులు గాదె సత్యం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అంకం నరేష్ ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీరాములు, సుజాత-మల్లేష్, హఫీజబేగం-తాజుద్దీన్, సుంకరి శ్వేతా-రమేష్, మరియు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శ్రీపతి శ్రీనివాస్, కర్రు శంకర్, ఎర్రం తిరుపతి, పడాల శ్రీనివాస్, సాగి వెంకటేశ్వర రావు, గరుగంటి కొమరయ్య, జూపాక సుదీర్, పల్లె భూమేష్, మంతెన గట్టయ్య, తుండ్లా సాగర్, కాల్వల వెంకట సాయి, కార్ల తిరుపతి, ఒడ్నాల రవీందర్, ఈర్లా సంతోష్, ఖలీల్, తంగళ్ళపెల్లి బాపు, పెరుమళ్ళ జనార్ధన్, అడ్లకొండ రవి గౌడ్ మరియు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఎన్నో పోరాట ఘట్టాలు, సంఘర్షణలతో సాధించుకున్న రాష్ట్రం "తెలంగాణ"

**-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

ప్రజా గొంతుక న్యూస్, :

మంచిర్యాల కలెక్టరేట్, నస్పూర్: ఎన్నో పోరాట ఘట్టాలు, సంఘర్షణలతో సాధించుకున్న రాష్ట్రం "తెలంగాణ" అని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) వి.రాహుల్, డి.సి.పి. అశోక్‌కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి.రాములు, ప్రత్యేక ఉప పాలనాధికారి(ఎల్ఎ.,ఆర్%ఆ%ఆర్) డి.చంద్రకళ, ఎ.సి.పి. ప్రకాష్ లతో కలిసి జిల్లా కేంద్రంలోని బైపాస్‌రోడ్డులో గల అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రాణత్యాగాలు చేసిన పోరాట వీరులకు నివాళులు అర్పించిన అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొని గౌరవ వందనం స్వీకరించి, మహాత్మాగాంధీ, డా? బి.ఆర్. అంబేద్కర్, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాల వేసి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పాఠశాలల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎందరో మహానుభావులు,

సాయుధ పోరాట వీరులు, మేధావులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యార్థులు, కార్మిక సంఘాలతో కలిసి వచ్చిన రాష్ట్ర ప్రజలు ముక్త కంఠంతో స్వరాష్ట్ర కాంక్షను వినిపించి సాధించుకున్న తెలంగాణ 29వ రాష్ట్రంగా ఆవిర్భవించిందని తెలిపారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం నిర్మాణాత్మక ప్రణాళికలతో అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. రాష్ట్రంలోని అర్హత గల ప్రతి లబ్బిదారుడికి ప్రభుత్వ ఫలాలు అందించేందుకు సంక్షేమాభివృద్ధి పథకాలు పకడ్బందీగా అమలు చేసేందుకు అధికార యంత్రాంగం పారదర్శకంగా పని చేస్తోందని, అన్ని సామాజిక వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా అన్ని ప్రాంతాలు, అన్ని రంగాలకు సమప్రాధాన్యత ఇస్తూ సమ్మిళిత సమగ్రాభివృద్ధి సాధన దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి /డిండి:



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా డిండి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గిరామోని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం జరిగింది. తెలంగాణ తల్లి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేసిన ఉద్యమకారుడు కేసీఆర్ అని ఆయన అన్నారు కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమాలు చెయ్యడం వల్లనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు పున్న లింగమయ్య బలముల తిర్పతయ్య పీర్ మహమ్మద్ కొమ్ము ప్రమీల కటికర్ల కరుణాకర్ పున్న లక్ష్మణ్ గుర్రం సురేష్ జంతుక రేనయ్య మల్లేపకుల జయవర్ధన్ నూకం లాలు బికుమాండ్ల వినోద్ కుమార్ జూలూరి వెంకటేష్ బలమూరి లక్ష్మయ్య గొడుగు శ్రీశైలం షేక్ మహమూద్ గుద్దేటి రాజు జహంగీర్ ఖలీల్ రామస్వామి హరీష్ నరేష్ కుకూడాల రవి కాళ్ళ శ్రీశైలం కర్ణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## మంచిర్యాల లో తెలంగాణఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో

**-అమరవీరుల స్తూపం వద్ద మంచిర్యాల పట్టణ కమిటీ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో**

ప్రజా గొంతుక న్యూస్,





మంచిర్యాల పట్టణం: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆదివారం ఘన నివాళులు అర్పించి, అనంతరం తెలంగాణ తల్లికి పూలమాల వేసిన మంచిర్యాల పట్టణ కమిటీ అధ్యక్షులు గాదె సత్యం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అంకం నరేష్ ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీరాములు, సుజాత-మల్లేష్, హఫీజబేగం-తాజుద్దీన్, సుంకరి శ్వేతా-రమేష్, మరియు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శ్రీపతి శ్రీనివాస్, కర్రు శంకర్, ఎర్రం తిరుపతి, పడాల శ్రీనివాస్, సాగి వెంకటేశ్వర రావు, గరుగంటి కొమరయ్య, జూపాక సుదీర్, పల్లె భూమేష్, మంతెన గట్టయ్య, తుండ్లా సాగర్, కాల్వల వెంకట సాయి, కార్ల తిరుపతి, ఒడ్నాల రవీందర్, ఈర్లా సంతోష్, ఖలీల్, తంగళ్ళపెల్లి బాపు, పెరుమళ్ళ జనార్ధన్, అడ్లకొండ రవి గౌడ్ మరియు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## సీపీఐ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జాతీయ జండా ఆవిష్కరణ.ప్రజా గొంతుక ప్రతినిధి/ డిండి:



డిండి మండల కేంద్రంలో సీపీఐ కార్యాలయం ఆదివారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జండాను సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి,సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్,కార్యవర్గ సభ్యులు నూనె వెంకటేశ్వర్లు,ఎలిమినేటి హుస్సేన్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎనమల్ల నవీన్,నాయకులు దుబ్బ శ్రీనివాస్ రెడ్డి, గోవర్ధన్,సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఊరు వాడ ఘనంగా దశాబ్ది దినోత్సవ వేడుకలు



కార్యాలయాలపై జాతీయ పతకాల ఆవిష్కరణ
జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న పంచాయతీ కార్యదర్శి మహేష్

ప్రజా గొంతుక /జూన్ 02/రంగా రెడ్డి జిల్లా బ్యూరో

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది దినోత్సవ వేడుకలు మాడ్గుల మండలం లోని అన్ని గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ కార్యాలయాలు ముస్తాబయ్యాయి. స్వరాష్ట్ర వేడ కలకు కార్యాలయాలను శోభాయమానంగా అలంకకరించారు. వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అదికారులు, వివిద పార్టీ నాయకులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.మాడ్గుల, మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయితీల పరిధిలో ఆది వారం జాతీయ జెండాల ఆవిష్కరణ చేశారు. మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు, మండల పరిషత్, తహసీల్దార్, గ్రామ పంచాయితీ, పోలీస్ స్టేషన్లో . అన్ని గ్రామ పంచాయితీ, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలపై రాష్ట్ర ఆవిర్భావ దినం సందర్భంగా అధికారులు జెండా ఆవిష్కరణ చేశారు. మాడ్గుల మండలం నల్లవారి పల్లి గ్రామం లో పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి మహేష్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయురాలు మహాముద బేగం, ఉపాధ్యాయులు సత్యనారాయణ, జీవిత,అంగన్వాడీ ఉపాధ్యాయురాలు పద్మ,నాయకులు మారుపాకుల సత్యనారాయణ, కనుగుల సత్యం, కలకొండ రాజేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో
# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సంబరాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ జెండా ఆవిష్కరణ చేసి స్వీట్స్ పంచిపెట్టారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఎందరో వీరుల త్యాగ ఫలం అలుపెరగని పోరాటాలకు దక్కిన ప్రతిఫలం మన తెలంగాణ రాష్ట్రం.అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలుస్తూ.

ప్రగతి పథంలో ప్రజా ప్రభుత్వం ప్రయాణిస్తున్న వేళ, స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన తల్లి సోనియాగాంధీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ

ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండెం లలిత మున్సిపాలిటీ కౌన్సిలర్లు కోనాథని కుమార్, మల్లాది వాసు, మునుగోటి వెంకటేశ్వరరావు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు యూత్ కాంగ్రెస్



అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ జాకీర్ హుస్సేన్ మైనార్టీల అధ్యక్షుడు ఫయాజ్ కాంగ్రెస్ నాయకులు లినిడమనూరు వంశీకృష్ణ, బాలు నాయక్, మువ్వా వెంకయ్యబాబు, పత్తేపరపు సంగయ్య, యన్నం కోటేశ్వరరావు, రంగా శ్రీనివాసరావు, తన్నీరు రామకృష్ణ, ఎర్రగుంట రమేష్, బిట్రా ఉద్దంటయ్య, మాగం ప్రసాద్, ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రి, మహమ్మద్ రహీం మరియు వివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ప్రజగొంతుక న్యూస్ జూన్ 02, జవహర్ నగర్.

మేడ్చల్ జిల్లా, జవహర్ మున్సిపల్లోని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలులో ముఖ్య అతిథులుగా జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు, అనంతరం ప్రసంగిస్తూ.. ఎందరో అమర వీరుల ప్రాణ త్యాగం ఈ తెలంగాణ, వారి త్యాగాలను స్మరించుకుంటూ, జవహర్ నగర్ ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## మంచిర్యాలలో రౌడీయిజం దురదృష్టకరం.
## దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి



### -మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు

ప్రజా గొంతుక న్యూస్ :

మంచిర్యాల పట్టణంలో ఆదివారం ఉదయం టిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి గడప రాకేష్ పై కొందరు గుర్తు తెలియని వ్యక్తులు హత్యాహత్నం చేయడంపై మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు హాస్పిటల్కి వెళ్లి చికిత్స తీసుకుంటున్న గడప రాకేష్ ని పరామర్శించి, దాడి ఎలా జరిగిందని తెలుసుకున్నారు అనంతరం మీడియా తో మాట్లాడుతూ మంచిర్యాలలో రౌడీయిజానికి తెరలేవ్వడం చాలా దురదృష్టకరమని కావాలనే మా కార్యకర్త పైన దాడి చేశారని వారు అన్నారు,మేము ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎలాంటి అవాంఛనీయ సంఘటనను జరగలేదని మరి ఇప్పుడు ఎందుకు జరుగుతున్నాయో మంచిర్యాల ప్రజలు ఒకసారి ఆలోచించుకోవాలి,అలాగే దాడి చేసిన వారిని,దాడి చేయించిన వారిని వెంటనే అరెస్టు చేయాలని పోలీసు వారిని కోరడం జరిగింది.. ఏ కార్యకర్తకు ఆపద వచ్చిన చూస్తూ ఊరుకోమని, ఇలాంటి గుండా రాజకీయం మంచిర్యాల నియోజకవర్గానికి మంచిది కాదని దాడి చేసిన వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు పోరాడుతామని చెప్పడం జరిగింది..

## రెడ్డిపల్లి గ్రామంలో
## ఘనంగాతెలంగాణ దశాబ్ది ఉత్సవాలు..



జాతీయ జెండా ఎగురవేసి రాష్ట్ర గీతాన్ని ఆలపించారు

ప్రజా గొంతుక న్యూస్గండీడ్ జూన్ 2

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని

రెడ్డిపల్లి గ్రామంలో ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు జాతీయ జెండాను పంచాయితీ కార్యదర్శి రమేష్. స్పెషలాఫీసర్ ఎగురవేసి రాష్ట్ర గీతాన్ని ఆలపించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సకల జనుల సమిష్టి కృషితో ఎంతోమంది విద్యార్థుల అమరవీరుల ప్రాణత్యాగమే నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన అని వారు కొనియాడారు.తెలంగాణ ఏర్పాటు పది సంవత్సరాల వేడుకలు జరుపుకొని పదకొండవ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సంక్షేమ అభివృద్ధి పథంలో ప్రజా పాలనలో ముందుకు పోవాలని అందుకు ప్రభుత్వానికి ప్రజలు సహకరిస్తూ గ్రామాల అభివృద్ధికీ సహకరించాలని వారు సూచించారు.

ఈ కార్యక్రమంలో. మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి. రఘురాం రెడ్డి. భగవంతు రెడ్డి. రిటైర్డ్ టీచర్ మల్లప్ప. ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి. గాజుల కృష్ణయ్య. గాజుల చెన్నప్ప. పిట్ల శ్రీనివాస్. గాజుల అంజి. బోయిని అంజయ్య. భీమయ్య గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ భవన్లో ఘనంగా తెలంగాణ
## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు .....




## పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, శంషాబాద్
## మున్సిపాలిటీ అధ్యక్షులు దూడల వెంకటేష్ గౌడ్

రాజేంద్ర నగర్ /జూన్ 02(ప్రజా గొంతుక )

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను టిఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయం తెలంగాణ భవన్లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. లోని భారాస రాష్ట్ర కార్యాలయం కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన పాల్గొన్న,శంషాబాద్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షులు దూడల వెంకటేష్ గౌడ్, రూరల్ అధ్యక్షులు చంద్రారెడ్డి,జడ్పిటిసి తన్విరాజ్ ముదిరాజ్, పిఎసిఎస్ ఎక్స్ చైర్మన్ మహేందర్ రెడ్డి, ఎంపీపీ శ్రీనివాస్ కౌన్సిలర్లు కే శ్రీనివాస్ ప్రసాద్, హనుమంతు, శ్రీకాంత్ గౌడ్, మరియు పార్టీ ముఖ్య నేతలుతదితరులు పాల్గొన్నారు....

## శిథిలావస్థలో చేపూరు పెద్ద చెరువు తూములు...
## పట్టించుకోని అధికారులు..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



మండలంలోని చేపురు గ్రామ పెద్ద చెరువు తూమ్ గేట్లు శిథిలవస్థకు చేరాయి ఈ చెరువు తూము నుండి కొత్తలాపురం మొసంగి గ్రామాల ఆయకట్టుకు నిరంధిస్తుంది పెద్ద తూము నుండి చేపూర్ ముక్కమల కొత్తలూరు గ్రామాలకు చెరువు నీరు పారుగంత తో పాటు యా చారం చెరువు వరకు ఫీడర్ ఛానల్ కాలువ కూడా ఉంది ఈ చెరువు కింద వెయ్యి ఎకరాల ఆయకట్టు నీరందిస్తుంది అయితే గత ఇరువై సంవత్సరాలుగా తూములు మరమతులు చేయకపోవడంతో శిథిలావస్థకు చేరాయి వర్ష కాలంలో చెరువులో నీరు చేరితే నిల్వ ఉండకుండా నీరంతా వృధాగా పోతుంది తక్షణమే అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోని మరమ్మతులు చేపట్టాలని గ్రామ రైతులు కొండమీది వెంకన్న సీత భగవంతు కోరారు

## వలిగొండలో ఘనంగా రాష్ట్ర
## అవతరణ దినోత్సవ వేడుకలు



వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు మారగొని శ్రీనివాస్ గౌడ్.అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి.ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అనేక బలిదానాల తోటి త్యాగాల తోటి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని కానీ గత ప్రభుత్వం ఉద్యమకారులను అమరులను గుర్తించలేదని ప్రస్తుత ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు వలిగొండ ఎంపీటీసీ పలుసం. రమేష్. తుర్కపల్లి ఎంపీటీసీ. తుమ్మల వెంకట్ రెడ్డి. శీలం స్వామి. బత్తిని రవి. ఉద్యమకారుల ఫోరం. నాయకులు మల్లం వెంకటేశం .జోగు అంజయ్య చౌటుప్పల్ మండల అధ్యక్షులు గట్టు సుధాకర్ రామన్నపేట మండల అధ్యక్షులు నోముల శంకర్ మంటి రమేష్ మంటి లింగయ్య మంటి శంకర్ శ్రీనివాసచారి కదిరేని స్వామి .పబ్బు.స్వామి.కే బాబు. ఈతప మల్లేశం. బల్గూరి నరేష్ రెడ్డి. అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉండాలి: బోడ సుదర్శన్



వలిగొండ జూన్ 2 ప్రజా గొంతుక. ప్రతినిధి.

ఆదివారం. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్

ఈ సందర్భంగా మాట్లాడుతూ. నాటి సాయుధ పోరాట నుండి నేటి మలి దశ ఉద్యమంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అనేక పోరాటాలు చేసి ఆనాటి నైజం నుండి విముక్తి చేసింది. మలి దశ ఉద్యమంలో సిపిఐ పార్టీది కీలక గణనీయమైన పాత్ర పోషించిందని అన్నారు,స్వరాష్ట్రం కోసం సుమారు 12 వందల మంది విద్యార్థి యువకుల బలిదానాల తోటి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు చేసుకోవడం జరిగినది మన రాష్ట్రం మనకు కావాలని మన ఉద్యోగాలు మనకు కావాలని మన నీళ్లు మనకు కావాలని నీళ్లు నియామకాలు కావాలని ప్రత్యేక రాష్ట్రం కొరకు సబ్బండ వర్గాలు సకల జనుల సమ్మె చేసి ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకోవడం జరిగినది. రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత తెలంగాణ సంపాదన కొంతమంది చేతుల్లోకి వెళ్లడం జరిగినది. నూతనంగా ఏర్పడినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కొరకు ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీల కొరకు సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా పారదర్శకంగా అందరికీ చేరువాయే విధంగా ప్రజాపాలన కొనసాగాలని విద్యా వైద్యం ఉపాధి అవకాశాలు కల్పించాలని,తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని వారు అన్నారు కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, బోడిగే సుదర్శన్,, సుద్దాల సాయికుమార్, మేడి దేవేందర్,నరేష్, నరసింహ, భుషి శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలను చౌటుప్పల పట్టణ కేంద్రంలోని పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు
జాతీయ పథకాన్ని ఎగురవేసి వారు మాట్లాడుతూ.జయ జయహే తెలంగాణ అనే గీతాన్ని స్మరించుకుని.
తెలంగాణ రాష్ట్రం సాధించడం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకొని అమరుల బలిదానాలను చూసి చల్లించిన తల్లి సోనియమ్మ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసినందుకు నూతన మున్సిపాలిటీగా చౌటుప్పల పట్టణాన్ని ఏర్పాటు చేయడంలో భాగంగా పట్టణాని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూన్న మున్సిపాలిటీ కార్మిక సిబ్బందికి,అధికారులకి ప్రశంసా పత్రాలు అందజేసి సన్మానించడం జరిగినది.
కార్మికులకు చైర్మన్ దుస్తులను పంపిణీ చేయడం జరిగినది.
ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎన్ వెంకటేశ్వర నాయక్,వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ కొరగొని లింగస్వామి, కొయ్యడ సైదులు, పోలోజు శ్రీధర్ బాబు, సందగల్ల విజయ సతీష్, కామిశెట్టి శైలజ భాస్కర్, ఉబ్బు వెంకటయ్య, తాడూరి పరమేష్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, బార్ అసోసియేషన్



అధ్యక్షుడు ఉడుగు శ్రీనివాస్,బొబ్బిళ్ళ మురళి నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి, మనకుంట్ల సత్యనారాయణ, చింతల సాయిలు, పెద్దగోని రమేష్, తదితర ముఖ్యులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన గాలి రవి కుమార్ ....



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

గుర్రంపోడ్ మండలం నడికూడ గ్రామానికి చెందిన అశోక్ - రజిని గార్ల కుమార్తెలు (పూజిత - మానస)లనూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవ శ్రీ మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు పాల్గొని చిన్నారులను జడ్పీటీసీగాలి సరిత రవి కుమార్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నడికూడ ఎంపీటీసీ కలకొండ అనిత కళ్యాణ్, షేక్ సయ్యద్ మియా గుండెబోయిన కిరణ్ అయితరాజు జానయ్య, టంగుటూరి సాగర్, ఎండీ సర్వర్,వెల్లపూరి రాంబాబు రావు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//వెంకటాపురం



ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప రాంబాబు చేతుల మీదుగా జాతీయ జెండాను ఎగరవేసి జై తెలంగాణ అని నినాదాలు చేశారు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు గొడవర్తి నరసింహమూర్తి మాట్లాడుతూ గత పది సంవత్సరాల ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణ ప్రాంతం ఎంతగానో అణచివేతకు గురై తెలంగాణ ప్రజలు ఆంధ్ర పాలకుల చేతుల్లో బానిసలుగా మారిన సందర్భంలో ఆరోజు తెలంగాణ ప్రజల కోసం నేనున్నాను అంటూ శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు అప్పుడున్నటువంటి డిప్యూటీ స్పీకర్ పదవి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తెలంగాణ కోసం తెలంగాణ పార్టీ పెట్టి ప్రజల కోసం ముందుకు వచ్చి అనేక ఉద్యమాలు నిర్వహించి చావు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించే వరకు పట్టు విడువని విక్రమార్కుడిలా తెలంగాణను సాధించి తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కేసీఆర్ గారు 10 సంవత్సరాల పాటు ప్రజలకు మంచి పరిపాలన అందిస్తూ దేశంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దిప్పిన ఘనత చంద్రశేఖర రావు గారికి దక్కుతుందని ఆయన తెలియ చేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గొడవర్తి నరసింహమూర్తి మండల అధ్యక్షులు గంప రాంబాబు సీనియర్ నాయకులు వేల్పురి లక్ష్మీనారాయణ ముడుంబా శ్రీనివాస్ ఉద్యమ నాయకులు చెడం రవికుమార్ మండల అధికార ప్రతినిధి ధర్ర దామోదర్ గౌరవ మాజీ సర్పంచులు శ్రీదేవి మరియు సుర్లం సమ్మయ్య సూరిబాబు గడ్డం వివేక్ యూత్ ప్రెసిడెంట్ నాని శాంతమూర్తి యాదవ్ శంకర్రావు చిట్టెం రవి మహిళా అధ్యక్షురాలు పెనుమస్థ మాధురి మాజీ అధ్యక్షురాలు జానకమ్మ మాజీ సర్పంచ్ నారాయణమ్మ ఉపావతి క్యాంపు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

## కొప్పోలు లో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు..



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు ...

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గుర్రంపోడు మండలం కొప్పోలు గ్రామపంచాయతీలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి బి శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా అమరవీరులను స్మరించుకున్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి సతీష్ గౌడ్ మాజీ సర్పంచ్ తిరుగుడు జ్యోతి లింగారెడ్డి ఏ ఈ ఓ రామాంజనేయులు ఫీల్డ్ అసిస్టెంట్ బి లింగస్వామి కారోబార్ రామచంద్రం తదితరులు పాల్గొన్నారు

## దార సాల్మన్ రాజ్ కుటుంబాన్ని ఘనంగా సన్మానించిన కాలనీవాసులు



ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి )జూన్ 2/

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,చుంచుపల్లి మండలం గ్రామపంచాయతీ లోని గత 70 సంవత్సరాలుగా ధన్బాద్ కాలనీలోనే ఉంటూ జీవనం సాగించిన దార సాల్మన్ రాజ్ కుటుంబం తను ధన్బాద్ లో ఉన్న సెయింట్ జోసెఫ్ స్కూల్ ఉన్నత పాఠశాలలో స్కూల్ విద్యను అభ్యసించి. తన పదో తరగతి పూర్తి చేసుకుని ఉన్నత విద్యపై శ్రీ రామచంద్ర డిగ్రీ కాలేజీలో తన ఉన్నత విద్యను అభ్యసించి, తను తన డిగ్రీని పూర్తిచేసుకుని తర్వాత ఉద్యోగాన్వేషన్లో సింగరేణి కాలరీస్ లో ఉద్యోగాన్ని సంపాదించుకొని ఎటువంటి వడిదుడుకులు లేకుండా తన ఉద్యోగ బాధ్యతను పూర్తిగా నిర్వహించి న దార సాల్మన్ రాజ్ శ్రీమతి జ్యోతి సాల్మన్. ఈ సందర్భంగా కాలనీ వాసుల అభిమానాన్ని చురగొన్న సాల్మన్ కుటుంబానికి యువ నాయకుడు స్వర్ణ సునీల్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి పూలమాలలతో సన్మానించారు. పదవి విరమణ చేసిన దార సల్మాన్ రాజు కుటుంబానికి పదవి విరమణకు హార్దిక శుభాకాంక్షలు! మీరు ఈ సంవత్సరాల పాటు చేసిన కృషి మరియు సేవలకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు. రాబోయే రోజులలో ఆనందం, ఆరోగ్యం, సంతోషం మీ జీవితంలో నిండాలని మనసారా కోరుకుంటున్నాం. కొత్త ప్రయాణానికి శుభాభినందనలు తెలియజేసిన కాలనీవాసులు . ఈ కార్యక్రమంలో ఎస్ జె సునీల్, కుమార్ ,జే నాగేష్ ,కే కుమార్, బి శంకర్, సిహెచ్ సారయ్య ,బి సూరి ,శ్రీరాములు, గోపి, రాజు, డానియల్, జె నరేష్, నందన్, బి శ్రీను ,ఈశ్వరమ్మ, శ్రీదేవి, కే సుజాత ,నాగలక్ష్మి, సౌజన్య ,నాగ, ముత్తమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

## హనునూన్ జయంతి సందర్బంగా అన్నదాన కార్యక్రమం



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ నగర్ లో హనుమాన్ జయంతి సందర్భంగా కాలనీవాసులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 18 వ వార్డు కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్ గుప్తా మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్ వచ్చి వారి చేతుల మీదుగా అన్న ప్రసాదము పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వామి దేవాలయకమిటీ అధ్యక్షులు భీమిడి మోహన్ రెడ్డి కంచర్ల గోవర్ధన్ రెడ్డి లింగాచారి భీమిలి రాంరెడ్డి తడాఖా మోహన్ సప్పిడి శ్రీనివాస్ రెడ్డి నాంపల్లి అంజయ్య గుప్తా కంచర్ల వెంకట్ రెడ్డి కాసోజు మధు పబ్బు వినోద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఆవిర్భావ దినోత్సవం



-మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, డీసీసీ అధ్యక్షురాలు సురేఖల పిలుపు మేరకు

ప్రజా గొంతుక న్యూస్, మంచిర్యాల పట్టణం:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది దినోత్సవం సందర్భంగా ఆదివారం మంచిర్యాల పట్టణంలోని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నివాసం వద్ద ఉదయం జాతీయ జెండాను ఆవిష్కరించి, బైపాస్ రోడ్డు వద్ద ఉన్న అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేసినారు. 2014 వరకు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ విషయంలో ఎన్నో అడ్డంకులు ఉన్నప్పటికీ ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ నష్టపోతుందని తెలిసికూడా తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియా గాంధీకి దక్కుతుందని పలువురు వక్తలు కొనియాడారు. మంచిర్యాల, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు మారగొని శ్రీనివాస్ గౌడ్. అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి. ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అనేక బలిదానాల తోటి త్యాగాల తోటి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని కానీ గత ప్రభుత్వం ఉద్యమకారులను అమరులను గుర్తించలేదని ప్రస్తుత ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు వలిగొండ ఎంపీటీసీ పలుసం. రమేష్. తుర్కపల్లి ఎంపీటీసీ. తుమ్మల వెంకట్ రెడ్డి. శీలం స్వామి. బత్తిని రవి. ఉద్యమకారుల ఫోరం. నాయకులు మల్లం వెంకటేశం .జోగు అంజయ్య చౌటుప్పల్ మండల అధ్యక్షులు గట్టు సుధాకర్ రామన్నపేట మండల అధ్యక్షులు నోముల శంకర్ మంటి రమేష్ మంటి లింగయ్య మంటి శంకర్ శ్రీనివాసచారి కదిరేని స్వామి .పబ్బు.స్వామి.కే బాబు. ఈతప మల్లేశం. బల్గూరి నరేష్ రెడ్డి. అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## పది రోజులు గడుస్తున్న మురికి కాలువ చెత్త తీస్తలేరు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



రామాజీపేట గ్రామంలోని 5,6 వార్డులు అయిన ఎస్సీ కాలనీలో గత నెల 23వ తేదీన గ్రామ పంచాయితీ సిబ్బంది మురికి కాలువ తీసారు కానీ ఇప్పటి వరకు మురికి కాలువ నుండి తీసిన చెత్తను మాత్రం ఎవరూ పట్టించుకోవట్లేదు దీంతో కాలనీ వాసులు ఇబ్బంది కి గురి అవుతున్నారుపంచాయితీ సిబ్బంది అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని ఇక నైన అధికారులు చర్యలు తీసుకోవాలని కాలనీ వసూలు కోరుచున్నారు డంపింగ్ యార్డు ఉన్న సద్వినియోగం శూన్యం

గ్రామానికి రాష్ట్ర ప్రభుత్వ నిధులతో డంపింగ్ యార్డు నిర్మించి ఉన్న కానీ ఊర్లో ఉన్న చెత్త అంతా ఎస్సీ కాలనీ వద్ద గల నీళ్ళ ట్యాంక్ దగ్గర పోస్తున్నారు దీంతో వర్షాకాలం కాలనీ అంత కంపు వాసనలతో దోమలతో విష జ్వరాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు ఇప్పటికే గత సంవత్సరంలో డెంగ్యూ జ్వరం వల్ల అభం శుభం తెలియని చిన్నారులు మృతి చెందారు అని ఆవేదన వ్యక్తం చేశారు దీని పైన ఉన్నతాధికారులు స్పందించి కాలనీ వద్ద చెత్త పారవేయకుండ చర్యలు చేపట్టాలని తమని రోగాల బారి నుండి కాపడగలరని ఆవేదన వ్యక్తం చేశారు..

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిజెపి నాయకులు డాక్టర్ ప్రేమ్ రాజ్

జాతీయ జెండాను ఆవిష్కరించిన బీజేపీ మున్సిపాలిటీ

అధ్యక్షుడు, దేవేందర్ బీజేవైఎం యువనాయకులు మేకల. ఆనంద్ ముదిరాజ్

ప్రజా గొంతుక /శంషాబాద్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను శంషాబాద్ మున్సిపాలిటీ లో బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రేమ్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని, కేంద్ర మాజీ మంత్రి సుష్మా స్వరాజ్ ఫోటో కు పూలహారం వేసి నివాళులు హరించారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు,దేవేందర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు మేకల ఆనంద్ నాయకులు పాల్గొని అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ప్రత్యేక తెలంగాణ సాధన కోసం అమరులైన అమరులను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎన్నో ఉద్యమాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రము అభివృద్ధిని సాధించిందని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్,అశోక్,రాజు రెడ్డి,బతకు శ్రీనివాస్

వంశీ యాదవ్ రాహుల్, జీవన్ కుమార్ వినయ్, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు....

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి.
ఇరుగు పుల్లారావు



మధిర మండలం వంగవీడు గ్రామంలో స్థానిక ఎంపీ యుపిఎస్ పాఠశాల నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి ఎహె సత్యనారాయణ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి అందరికీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు నరసింహారావు గుల్జర్ మేడం స్థానిక ప్రెస్ రిపోర్టర్( ప్రజా గొంతుక న్యూస్) ఇరుగు పుల్లారావు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక పంచాయతీ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శి కె రాకేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు శీలం గోపాల్ రెడ్డి ఎంపీటీసీ సభ్యురాలు ఐలూరి రామ కోటమ్మ జనార్దన్ రెడ్డి అయిలూరి సత్యనారాయణ రెడ్డి బొగ్గుల వీరారెడ్డి మాజీ సర్పంచ్ బండి వెంకటేశ్వర్లు ఓబుల లక్ష్మారెడ్డి ఆశ వర్కర్ దొండపాటి పద్మ అంగన్వాడీ కార్యకర్తలు మోదుగు వెంకటరమణ జాన్ బి దర్శి కస్తూరి గ్రామ పెద్దలు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా సేవాసదనము నందు అన్న వితరణ



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర వాస్తవ్యులు యద్దనపూడి రాబర్ట్ క్లైవ్ (టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ నందిగామ)మూడవ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం నందు అన్న వితరణ చేసినారు.యద్దనపూడి రాబర్ట్ క్లైవ్ పవిత్ర ఆత్మకు విశ్రాంతి కలగాలని మానసిక దివ్యాంగ పిల్లల తరపున దేవుని ప్రార్థిస్తున్నాము.యద్దనపూడి రాబర్ట్ క్లైవ్ జ్ఞాపకార్థం సందర్భంగా కుటుంబ సభ్యులు మానసిక దివ్యాంగ పిల్లలకు అన్న వితరణ చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు.మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము,మధిర. 8328226423.

## ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి




రోజువారి కూలీ 600 రూపాయలు ఇవ్వాలి
సిపిఎం జిల్లా కార్యదర్శి. అన్నవరపు కనకయ్య

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, రోజువారి కూలీ 600 రూపాయలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి.కామ్రేడ్ అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం అమరజివి కామ్రేడ్ యలమంచి. సీతారామయ్య భవన్ లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచిలి వంశీకృష్ణ అధ్యక్షతన సిపిఎం మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ఉద్దేశించి కామ్రేడ్ అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు కొలతలతో సంబంధం లేకుండా రోజువారి కూలీ 600 రూపాయలు ఇవ్వాలని, ప్రతి కుటుంబానికి సమ్మర్ బోనస్ నిధులు విడుదల చేయాలని, ఒక్కో కుటుంబానికి 200 రోజులు పని దినాలు పెంచాలని, పని ప్రదేశంలో త్రాగునీరు, టెంటు, మెడికల్ కిట్టు అందుబాటులో ఉంచాలని, పెండింగ్లో ఉన్నటువంటి బిల్లులను వెంటనే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, సిపిఎం సీనియర్ నాయకులు. యలమంచి రవికుమార్, జిల్లా కమిటీ సభ్యులు మర్మం.చంద్రయ్య, కోర్స.చిలకమ్మ, మండల కమిటీ సభ్యులు. బొల్లి. సూర్య చంద్రరావు, శ్రీనుబాబు, ఎండి.బేగ్, వాగే ఖాదర్ బాబు, వీర్రాజు, వెంకటనర్సయ్య, మర్మం. సమ్మక్క, పూనెం.శోభరాణి, సరియం. ప్రసాద్, కొమరం. చంటి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు...శ్రీ గొట్టుముక్కల వెంకటేశ్వరరావు.



గొంతుక/కూకట్పల్లి ప్రతినిధి విఠల్...

శేర్లింగంపల్లి నియోజకవర్గం కూకట్పల్లి డివిజన్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం,దశాబ్ది వేడుకల్లో భాగంగా కూకట్పల్లి నియోజకవర్గం లోని మూసాపేట డివిజన్ జి హెచ్ ఎం సి కార్యాలయం వద్ద,కూకట్పల్లి డివిజన్ దయార్ గూడ లో కూకట్పల్లి నియోజక వర్గ ఇన్చార్జి శ్రీ బండి రమేష్,మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గం,కూకట్పల్లి డివిజన్ హనుమాన్ నగర్, వెంకటేశ్వర నగర్,లలో శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ జగదీష్ గౌడ్.కలిసి జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ గొట్టుముక్కల వెంకటేశ్వర రావు(%+ఎ=% )... సోనియమ్మ రాష్ట్రాన్ని ఇచ్చి పది సంవత్సరాలు అయిన సందర్భంగా దశాబ్ది ముగింపు ఉత్సవాలలో భాగంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ ఆదివాసీలకు ఏమిచ్చింది అని ఉత్సవాలు చేసుకుందాం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



తెలంగాణ ఏర్పాటు లోనే పోలవరం పేరిట 200 ఆదివాసి గ్రామాలను 7 మండలాల ను ఆంధ్రకి మేకపోతుల్ల బలిచింది అని సంబరం చేసుకుందామా?

ఓపెన్ కాస్ట్ పేరిట ఆదివాసి గూడే లను విధ్వంసం చేస్తున్నందుకు సంబరాలు చేసుకుందామా?ఐటిడిఏ లను ఎడ్ల కొట్టాల మార్చి మన బతుకులు ఆగం చేసినందుకు సంబరాలు చేసుకుందామా?

సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ నీ బూడిద పాలు చేసారు అని సంబర పడదామా?

నూతన జిల్లాల ఏర్పాటు లో గోండు ప్రాంతం నీ 5 జిల్లాలుగా, కోయ ప్రాంతం నీ 7 జిల్లాలుగా ముక్కలు ముక్కలుగా మటన్ కొట్టినట్టు కొట్టి ఆగం చేసిందని సంబరాలు చేసుకుందామా?

అక్రమ ఇసుక మైనింగ్ ఆదివాసీల శవాల పైనుండి గోదావరి నది దాటి హైద్రాబాద్ కి కొన్ని కోట్ల రూపాయలు తరలివేలుతున్నాయి అని సంబర పడుదామా?తెలంగాణ రాక ముందు ఉన్న ఏజెన్సీ డి ఎస్సి లు తెలంగాణ వచ్చిన తరువాత ఒకటి కూడా రాన్నందుకు సంబర పడాల?తెలంగాణ రాక ముందు 29 శాఖల జీఓ లలో ఏజెన్సీ ఉంద్యోగాలు ఆదివాసీలకు వచ్చాయి నేడు రానందుకు సంబర పడాల?ఆదివాసి లకు విద్య అందక 14,15 సంవత్సరాల ఆదివాసి పిల్లలు గంజాయి మత్తులో తులుతునందుకు సంబర పడాల?పోడు భూముల పొట్ట చీల్చే హరిత హారం పోయి ఇందిర వన ప్రభ వచ్చినందుకు సంబర పడాల?తెలంగాణ లంబాడీల రాజ్యం అయినందుకు ఆదివాసీల రిజర్వేషన్ లను దోచుకుంటున్న రాజకీయ పార్టీ కి లంబాడీ ల నే నెత్తిన ఎతుకున్నదుకు సంబర పడాల?జీఓ 317 తో నూతన జోనల్ విధానం లో ఏజెన్సీ ఉద్యోగాలు లేక ఆదివాసి నిరుద్యోగ యువత ఉద్యోగ యువత కన్నీటి రక్తం బొట్టు నీ చూసి సంబర పడాల?ఆదివాసి ఉద్యోగులకు ప్రమోషన్ రాక గోస పడుతుంటే సంబర పడాల?ప్రాంతం గానీ ప్రాంతం లో నా ఉద్యోగులను బదిలీ చేసారు.

# తెలంగాణ ఆదివాసీలకు ఏమిచ్చింది అని సంబరపడాల?

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



తెలంగాణ ఏర్పాటు లోనే పోలవరం పేరిట 200 ఆదివాసి గ్రామాలను 7 మండలాల ను ఆంధ్రకి మేకపోతుల్ల బలిచింది అని సంబరం చేసుకుందామా?

ఓపెన్ కాస్ట్ పేరిట ఆదివాసి గూడే లను విధ్వంసం చేస్తున్నందుకు సంబరాలు చేసుకుందామా?ఐటిడిఏ లను ఎడ్ల కొట్టాల మార్చి మన బతుకులు ఆగం చేసినందుకు సంబరాలు చేసుకుందామా?

సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ నీ బూడిద పాలు చేసారు అని సంబర పడదామా?

నూతన జిల్లాల ఏర్పాటు లో గోండు ప్రాంతం నీ 5 జిల్లాలుగా, కోయ ప్రాంతం నీ 7 జిల్లాలుగా ముక్కలు ముక్కలుగా మటన్ కొట్టినట్టు కొట్టి ఆగం చేసిందని సంబరాలు చేసుకుందామా?

అక్రమ ఇసుక మైనింగ్ ఆదివాసీల శవాల పైనుండి గోదావరి నది దాటి హైద్రాబాద్ కి కొన్ని కోట్ల రూపాయలు తరలివేలుతున్నాయి అని సంబర పడుదామా?తెలంగాణ రాక ముందు ఉన్న ఏజెన్సీ డి ఎస్సి లు తెలంగాణ వచ్చిన తరువాత ఒకటి కూడా రాన్నందుకు సంబర పడాల?తెలంగాణ రాక ముందు 29 శాఖల జీఓ లలో ఏజెన్సీ ఉంద్యోగాలు ఆదివాసీలకు వచ్చాయి నేడు రానందుకు సంబర పడాల?ఆదివాసి లకు విద్య అందక 14,15 సంవత్సరాల ఆదివాసి పిల్లలు గంజాయి మత్తులో తులుతునందుకు సంబర పడాల?పోడు భూముల పొట్ట చీల్చే హరిత హారం పోయి ఇందిర వన ప్రభ వచ్చినందుకు సంబర పడాల?తెలంగాణ లంబాడీల రాజ్యం అయినందుకు ఆదివాసీల రిజర్వేషన్ లను దోచుకుంటున్న రాజకీయ పార్టీ కి లంబాడీ ల నే నెత్తిన ఎతుకున్నదుకు సంబర పడాల?జీఓ 317 తో నూతన జోనల్ విధానం లో ఏజెన్సీ ఉద్యోగాలు లేక ఆదివాసి నిరుద్యోగ యువత ఉద్యోగ యువత కన్నీటి రక్తం బొట్టు నీ చూసి సంబర పడాల?ఆదివాసి ఉద్యోగులకు ప్రమోషన్ రాక గోస పడుతుంటే సంబర పడాల?ప్రాంతం గానీ ప్రాంతం లో నా ఉద్యోగులను బదిలీ చేసారు అని సంబర పడాల?

## తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జెండా ఆవిష్కరించిన ఎమ్మార్వో సుభాషిని

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట జూన్ 02/06

మండలంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ఎమ్మార్వో సుభాషిని జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మండల కార్యాలయ సిబ్బంది, పోలీస్ కానిస్టేబుల్స్ పాత్రికేయ మిత్రులు తదితరులు అందరూ పాల్గొన్నారు

## పట్టు వస్త్రాలంకరణ మహెూత్సవంలో పాల్గొన్న జర్నలిస్టు



ప్రజా గొంతుక ప్రతినిధి //షేక్ షాకిర్ //నల్లగొండ జిల్లా// నాగార్జునసాగర్ నియోజకవర్గం//హాలియా మున్సిపాలిటీ//

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజక వర్గం తిరుమలగిరి సాగర్ మండలం గోదుమడక(ఇరుకుతండ) గ్రామ వాస్తవ్యులైనటువంటి నేనావత్ లచ్చిరాం -నేనావత్ చంద్రకళ యొక్క చిన్నారులు నేనావత్ భానుప్రియ, నేనావత్ శ్రీ చైతన్య, పట్టు వస్త్రాలంకరణ మహెూత్సవ కార్యక్రమం హాలియాలోని చైతన్య ఫంక్షన్ హాల్ నందు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాగార్జునసాగర్ నియోజకవర్గం ప్రజాగొంతుక న్యూస్ రిపోర్టర్ షేక్ షాకిర్ ,షేక్ ఫాతిమా, షేక్ అర్మాన్ మాలిక్, పాల్గొన్నారు.

# తెలంగాణ ఇచ్చింది.... తెచ్చింది కాంగ్రెస్సే..!

- అమరవీరుల త్యాగఫలితం ప్రత్యేక రాష్ట్రం
- బీఆర్ఎస్ హయంలో కలలు కలలుగానే మిగిలాయి...
- కాంగ్రెస్ ప్రభుత్వంలో వాటన్నింటిని సాకారం చేస్తాం...
- అవతరణ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర డైరీ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజు రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నరేందర్ శంషాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కౌన్సిలర్ పిల్లనగ్రోవిల సంజయ్

ప్రజా గొంతుక /జూన్ 2 / రంగా రెడ్డి జిల్లా బ్యూరో



తెలంగాణ ఇచ్చింది... తెచ్చింది కాంగ్రెస్సేనని, ఆనాడు తెలంగాణ కోసం ఎంతోమంది అమరవీరులు ప్రాణత్యాగం చేసుకుంటూ ఉంటే చలించిపోయి ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేసిన ఘనత సోనియాగాంధీకి దక్కుతుందని, ఈ సందర్భంగా సోనియాగాంధీకి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. రాజేంద్ర నగర్ నియోజకవర్గ తెలంగాణ రాష్ట్ర డైరీ చైర్మన్ జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. శంషాబాద్ మున్సిపాలిటీ అంబేద్కర్ చౌరస్తాలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నరేందర్ శంషాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కౌన్సిలర్ పిల్లనగ్రోవిల సంజయ్ తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్,శంషాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజయ్ యాదవ్ మాట్లాడుతూ.... సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు ఒక్కంటే ఒక్క కల కూడా నెరవేరలేదన్నారు. బీఆర్ఎస్ హయంలో అన్ని వర్గాల వారి కలలు కలలుగానే మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం, జూన్ 4వ తేదీన కేంద్రంలో ఏర్పడబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో అవి సాకారం అవుతాయన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెచ్చుకున్న ఈ తెలంగాణలో వాటన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేసి చూపిస్తుందని స్పష్టం చేశారు. ఎవరూ అధైర్యపడొద్దని ప్రతి ఒక్కరి కలను సాకారం చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అమృత రెడ్డి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ తాజ్ బాబా శ్రీకాంత్ యాదవ్ మరియు బొబ్బిలి కృష్ణయ్య మైలారం సులోచన పిట్టల యాదయ్య షంషుద్దీన్ శ్రీధర్ యాదవ్ నజురుద్దీన్ నర్సింగ్ రావు గొంటి ప్రవీణ్ మహమ్మద్ అక్రమ్ భాస్కర్ రెడ్డి నీరటి నరసింహ బండి అర్జున్ యాదవ్ శ్రీధర్ కొంకరాజు రమేష్ శివనాథ్ గౌడ్ బాల్ స్వామి వార్డ్ ప్రెసిడెంట్లు, యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్ యుఐ విభాగ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సాధన కోసం

# అమరవీరులు త్యాగం మరువలేనిది





### -జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్.....

ప్రజా గొంతుక వనపర్తి జిల్లా

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సర్వ త్యాగం చేసిన అమరవీరుల ఆకాంక్షలు

ఆశయాల సాధన దిశగా అందరం కృషి చేయాలని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్.....

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఐ డి ఓ సి ఆవరణలో ఘనంగా నిర్వహించారు. వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి ఐపీఎస్. వనపర్తి జిల్లా లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. అనంతరం వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ జిల్లా ప్రజలకు ఉద్దేశించి ప్రసంగిస్తున్నారు తెలంగాణ రాష్ట్రపే ఆశయాలతో అయితే ఏర్పడిందో ఆ దిశగా మనం దరం కృషి చేసి ప్రతి ఒక్కరికి సామాజిక న్యాయం. ఆర్థిక ఫలాలు అందించే విధంగా రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం పేదరికంలో ఉండి అభివృద్ధి నోచుకోలేదని అన్ని రకాల వనరులు ఉన్న ఆశించిన స్థాయిలో అభివృద్ధి కాకపోవడంతో నీళ్లు నిధులు. ఉద్యోగాల కొరకు దశాబ్దాల కాలం పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నమని పేర్కొన్నారు అదేవిధంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...బడి బయట పిల్లలు ఉండవద్దని బడిబాట కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమాన్నిప్రారంభించిందనిన్నారు. అన్ని పాఠశాలలలో అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేసిందని తెలిపారు. జూన్ 12న పాఠశాలల ప్రారంభానికి ముందు జిల్లా అంతట బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని బడిలో చదివే పిల్లల తల్లుల భాగస్వామ్యాన్ని పెంచటం ద్వారా విద్యార్థుల నమోదు శాతం పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తుందని తెలిపారు. పాఠశాలలో అవసరమైన పనులన్నీ గ్రామాల్లో స్వయం సహాయక సంఘాలతోచేయించిందనిన్నారు. పిల్లల యూనిఫామ్ లను కుట్టే పనులను వారికి అప్పగించడం జరిగిందని అన్నారు. చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ నందలాల్ పవర్. వనపర్తి జిల్లా లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ సంజిత్ గంగ్వార్. వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి ఐపీఎస్. వనపర్తి స్థానిక శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి. వనపర్తి జిల్లా జడ్పీ చైర్మన్ రాకాసి లోకనాథ్ రెడ్డి. వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్. వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ యాదవ్. వనపర్తి ఎంపీపీకిచ్చారెడ్డి. వనపర్తి కలెక్టర్ ఏ ఓ భాను ప్రకాష్. వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్. కలెక్టర్ సీసీ కిరణ్ కుమార్ రెడ్డి. వనపర్తి డిఎస్పి వెంకటేశ్వర్లు. వనపర్తి ఆర్డిఓ పద్మావతి. తదితరులు పాల్గొన్నారు

## కీసరలోని అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నివాళి



మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం

ప్రజా గొంతుక న్యూస్ జూన్ 02, కీసర.

దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలపడానికి అందరూ కృషి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ కీసరలోని అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో జాతీయ పతాకావిష్కరణ గావించి, పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తయ్యాయని 11 వ సంవత్సరంలోకి అడిగిడుతున్న వేళ జిల్లా ప్రజలందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎంతోమంది త్యాగధనుల కృషి ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపేందుకు అందరూ ముందుకు రావాలన్నారు. తెలంగాణ ప్రజలు కలలుగని సిద్ధించుకున్న దాన్ని పురోగమన దిశగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. జిల్లాలోని అన్ని సామాజిక వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాలకు సమ ప్రాధాన్యతనిస్తూ సమగ్రాభివృద్ధికి, సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులందరూ జిల్లా అభివృద్ధికి పునరాంకితులై అన్ని రంగాల్లో ముందుకు నడిపేందుకు తమ వంతు సహకారాన్ని అందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిష్పక్షపతంగా శాంతియుతంగా నిర్వహించుకోవడానికి, ఓటింగ్ శాతాన్ని పెంచడానికి కృషిచేసిన జిల్లా యంత్రాంగానికి, ఎన్నికల సిబ్బందికి, పోలీసు అధికారులకు, జిల్లా ప్రజా ప్రతినిధులకు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో డి సి పి నిఖిత పంత్, అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, విజేందర్ రెడ్డి, జిల్లా అధికారులు, పోలీస్ సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



జెండా ఎగరవేసిన ఎస్సై ప్రమోద్ కుమార్

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట జూన్ /02

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎస్ఐ అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై ప్రమోద్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్స్ మరియు హెూంగార్డ్స్ అందరూ పాల్గొన్నారు

## అలంపూర్,సబ్-డివిజన్ విద్యుత్,శాఖవారివిజ్ఞప్తి

నిరంతరాయ విద్యుత్ సరఫరా కొరకు విద్యుత్ సరఫరాలోఅంతరాయం

విద్యుత్ శాఖ (ఏడిఈ) ఆపరేషన్ సయ్యద్ చిన్న మక్బూల్ భాష.

ప్రజా గొంతుక న్యూస్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.



జోగులాంబగద్వాలజిల్లా అలంపూర్,సబ్ డివిజన్ విద్యుత్,శాఖ పరిధిలో

నాణ్యమైన మరియు నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగింపు కొరకు 03 జూన్.2024 సోమవారంన ఉదయం 07:00 గంటల నుంచి 10:00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయంఉంటుందని విద్యుత్ శాఖ ఏడిఈ సయ్యద్ చిన్న మక్బుల్ భాషపత్రికప్రకటనద్వారా తెలియజేశారు.33 కె.వి అలంపూర్, చౌరస్తాఫీడరుపరిధిలోప్రతివర్షాకాలపుఋతుపవనాలకు ముందస్తుగా చేపట్టేమరమ్మత్తుపనుల్లోభాగంగా (ఒరిగిన విద్యుత్ స్థంబాలను సరిచేయుపనులు)మరియు(మిడిల్ పోల్స్ ఎత్తే పనులు) అలాగే లైన్లను తాకేచెట్లకొమ్మలనుతొలగించేపనులుచేయటంజరుగుతుందనీఅందువలన 33/11కె.విఅలంపూర్ చౌరస్తాసబ్-స్టేషన్పరిధిలోని ఆయా గ్రామాలకు చెందినరైతులు,విద్యుత్ వినియోగదారులకు, హై టెన్షన్,సర్వీసుల,వినియోగదారులకుఉదయం 07:00 నుంచి 10:00 గంటల వరకు విద్యుత్ సరఫరాలోఅంతరాయం ఉంటుందనిఆయనతెలియ చేశారు.

కావునవిద్యుత్,వినియోగదారులు,ప్రజలు,విద్యుత్,అంతరాయమునకువిద్యుత్,శాఖఅధికారులకు సహకరించగలరనీ ఆయన తెలియజేశారు.

## నాగారం మున్సిపల్ వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ జూన్ 2, నాగారం.

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేసిన నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి ఆదివారం రోజున నాగారం మున్సిపాలిటీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. రాజేందర్ కుమార్, వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ మేనేజర్ కె. చంద్రశేఖర్, ఇతర రాజకీయ నాయకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

-సంఘమిత్ర లో 2006-08 ఇంటర్ బ్యాచ్

-16ఏండ్ల తరువాత ఒక్క చోట కలిసిన మిత్రులు

ప్రజాగొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్

జమ్మికుంట,జూన్2: జమ్మికుంట పట్టణంలోని స్థానిక మయూరి పంక్షన్ హాల్ లో సంఘమిత్ర జూనియర్ కళాశాల 2006-08 ఇంటర్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు.16 సంవత్సరాల క్రితం తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువుల అడ్రస్సులు సేకరించి ఒకే వేదిక పై వారిని ఏకం చేసి వారికి స్వాగతం పలికారు..అనంతరం పూర్వ విద్యార్థులు అందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.వివిధ వృత్తులలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ గత స్మృతులను నెమరువేసుకుంటూ తాము చదువుకున్న పాఠశాల తీపి కబుర్లు, తమ అనుబంధాలను స్మరించుకున్నారు.తమ విద్య, వైవాహిక, ఉద్యోగ జీవిత విశేషాలు, కుటుంబ నేపథ్యాల విషయాల గురించి ఒకరికొకరు చెప్పుకుంటూ, సెల్ఫీలు, ఫోటోలు తీసుకుంటూ ఎంతో ఆనందోత్సాహాలతో గడిపారు.పూర్వ విద్యార్థులు అధ్యపకులకు శాలువాలతో, మెమొంటోస్ తో ఘనంగా సన్మానించారు.16 సంవత్సరాల తర్వాత వివిధ ప్రాంతాల్లో స్థిర పడ్డటువంటి మిత్రులందరికీ ఒక దగ్గరికి చేర్చటువంటి ప్రయత్నం చేసిన పూర్వ విద్యార్థులు కంది ప్రవని రెడ్డి,ముంజల సుమంత్,దొంతుల రాకేష్,తాళ్లపల్లి శ్రీనివాస్ ని అధ్యాపకులతో పాటు పూర్వ విద్యార్థులు శాలువ తో సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమ ముఖ్య అతిథులు కళాశాల కరస్పాండెంట్ చదువు రాజేందర్ రెడ్డి, డైరెక్టర్లు మామిడి తిరుపతిరెడ్డి, ఏరెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ గత 16 సంవత్సరాల క్రితం ఇంటర్ విద్యను బోధించిన తమని గుర్తుపెట్టుకుని ఆప్యాయంగా ఆహ్వానించడం గొప్ప విషయమని అన్నారు...



తమ వద్ద క్రమశిక్షణ తో కూడిన విద్యను అభ్యసించిన విద్యార్థులు ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేటు ఇతర బిజినెస్ రంగాలలో స్థిరపడి మరి కొంతమందికి సహాయం చేసే స్థాయిలో నిలబడినందుకు వారిని అభినందిస్తూ ఆశీర్వదించారు... ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్, సాంబయ్య, కృష్ణారెడ్డి, రవి, సురేష్, రాజన్న,రామచందర్,విజయ్,రహమాన్,పూర్వ విద్యార్థులు రమణారెడ్డి,చిరంజీవి,మహేష్,నాగరాజు,పావని,స్వప్న,అమరావతి, వేణు,మౌనిక,ప్రియాంక,లావణ్య,మమత,రవి పకాష్,జగన్,రవికుమార్, సాగర్,సురేందర్,అర్చన,తిరూప, నజ్మ,స్వాతి,రాజు,రాకేష్,పూర్ణ సుమారు పూర్వ విద్యార్థులు 70మంది పాల్గొన్నారు..

## పట్టు వస్త్రాలంకరణ మహెూత్సవంలో పాల్గొన్న జర్నలిస్టు



ప్రజా గొంతుక ప్రతినిధి //షేక్ షాకిర్ //నల్లగొండ జిల్లా//

నాగార్జునసాగర్ నియోజకవర్గం//హాలియా మున్సిపాలిటీ//

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజక వర్గం తిరుమలగిరి సాగర్ మండలం గోడుమడక(ఇరుకుతండ) గ్రామ వాస్తవ్యులైనటువంటి నేనావత్ లచ్చిరాం -నేనావత్ చంద్రకళ యొక్క చిన్నారులు నేనావత్ భానుప్రియ, నేనావత్ శ్రీ చైతన్య, పట్టు వస్త్రాలంకరణ మహెూత్సవ కార్యక్రమం హాలియాలోని చైతన్య ఫంక్షన్ హాల్ నందు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాగార్జునసాగర్ నియోజకవర్గం ప్రజాగొంతుక న్యూస్ రిపోర్టర్ షేక్ షాకిర్ ,షేక్ ఫాతిమా, షేక్ అర్మాన్ మాలిక్, పాల్గొన్నారు

## అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో జ్ఞానమాల కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ జూన్ 02, కీసర.

వారం వారం జ్ఞానమాల కార్యక్రమాన్ని కీసర మండలం అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నాడు 122 వ వారం జ్ఞానమల కార్యక్రమం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ ఆధ్యర్యంలో ఘనంగా నిర్వహించారు. 122వ వారం జ్ఞానమాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దమ్మాయిగూడ మున్సిపల్ 4వ వార్డ్ కౌన్సిలర్ మంగళపురి వెంకటేష్ పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా దమ్మాయిగూడ మున్సిపల్ 4వ వార్డ్ కౌన్సిలర్ మంగళపురి వెంకటేష్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు అందరం కలిసి తీసుకువెళ్దామని అంబేద్కర్ ని ప్రపంచంలోనే మహెూన్నతమైన వ్యక్తిగా పేర్కొంటున్నారని తెలిపారు రాబోయే కాలంలో ప్రతి ఇంట్లో అంబేద్కర్ ఫోటోలతో పూజించే రోజు వస్తుందని, అంబేద్కర్ ప్రపంచంలోనే గొప్ప శక్తిమంతుడు అని పొగిడారు. మహిళలు, సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కీసర మండల అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు బక్కని కుమార్, పారునంది వేణు గోపాల్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాయల శ్రావణ కుమార్ గుప్తా, కీసరగుట్ట ట్రస్ట్ బోర్డు



మెంబర్ రాగుల రమేష్ ముదిరాజ్ , బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చినింగని బాలరాజ్, కాంగ్రెస్ పార్టీ కీసర గ్రామ శాఖ అధ్యక్షులు జూపల్లి రవీందర్, జర్నలిస్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి కర్రె గణేష్, కీసర మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి కోల బాల రాజ్ యాదవ్ , డొంకని రమేశ్ గౌడ్, బత్తుల కుమార్ జూపల్లి సురేందర్, తుడుం అగమయ్య , మంచాల రాజలింగం, సుమన్ బన్నీ, ఎర్ర సాయిలు, పండుగ రాజలింగం ముదిరాజ్ , రాగుల శ్రీకాంత్ ముదిరాజ్ , నవీన్ ముదిరాజ్, శ్రీ బాలాజీ నగర్ కాలనీ ప్రెసిడెంట్ రమేశ్, బకార్, పరుశురాం, శ్రీనివాస్, భూమేష్, పల్లవి శివ, కీసర మండలం అంబేద్కర్ సంఘం, కోశాధికారి శ్యామ్ కుమార్, సంయుక్త కార్యదర్శులు మొరుగు నవీన్, కంచెమిది సంతోష్, బత్తుల ఆంజనేయులు, కట్ట శంకరయ్య గంగి సుధాకర్ అలాగే మహిళలు పాల్గొన్నారు.

## మైనార్టీ కళాశాలలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ..



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు ...

మండలంలోని పిట్టలగూడెం గ్రామంలో గల మైనార్టీ బాలుర జూనియర్ కళాశాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ ఫారుక్ మాట్లాడుతూ అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ అని, అమరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్మల, శ్రీ నయ్య,జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వేలు ఎలా ఉన్న గెలుపు ఇండియా కూటమి దే..

ఇవి ఎగ్జిట్ పోల్స్ కావు..మోదీ మీడియా పోల్స్..!

కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొట్టు సుధాకర్

ప్రజా గొంతుక/ ప్రతినిధి బచ్చన్నపేట మండలం



కేంద్రంలో భాజపా రికార్డు స్థాయిలో మూడోసారి గెలుస్తుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేయడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఇవి ఎగ్జిట్ పోల్స్ కావని. మోదీ మీడియా పోల్స్ అని మండిపడ్డారు.ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత పార్టీ కార్యాచరణ ఎలా ఉండాలనేదానిపై చర్చించడానికి ఇండియా కూటమి సమావేశమయ్యారు. ఈ భేటీ అనంతరం రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో ప్రతిపక్ష ఇండియా కూటమి 295 సీట్లు సాధిస్తుందని దీమా వ్యక్తం చేశారు. బచ్చన్నపేటలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సుధాకర్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ వ్యాఖ్యలను సమర్థిస్తున్నామని, ఈసారి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కాబోతున్నారని ఆశ భావం వ్యక్తం చేశారు .సర్వేలు ఎలా ఉన్నా గెలుపు మాత్రం ఇండియా కూటమి దే అని గెలుపు దిమా వ్యక్తం చేశారు.

## హాలియా పురపాలక సంఘం కార్యాలయం లోతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్ // నల్లగొండ

జిల్లా// నాగార్జున సాగర్ నియోజక వర్గం// హాలియా మున్సిపాలిటీ //

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో త్రివర్ణ పతాకావిష్కరణ చేసిన హాలియ మున్సిపాలిటీ చైర్ పర్సన్ యడవల్లి అనుపమనరేందర్ రెడ్డి ఇట్టి పతాకావిష్కరణ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం డి మున్వర్ అలీ గౌరవ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, పుర ప్రముఖులు, ఇతర డిపార్ట్మెంట్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ అమరవీరులను స్మరించుకోవడం జరిగింది.

## మున్నూరు కాపు సంఘం మండల కార్యవర్గం ఎన్నిక

ప్రజాగొంతుక: జూన్ 02 : చెన్నూరు



మున్నూరు కాపు సంఘ రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ పటేల్ ఆధ్వర్యంలో చెన్నూరు మండల కార్యవర్గం ఎన్నిక కాగా, చెన్నూరు మండలాధ్యక్షుడుగా సాట్లపల్లి శ్రీధర్ పటేల్, ఉపాధ్యక్షుడిగా బొడ్డు రాకేష్, ప్రధాన కార్యదర్శిగా తడకల మహేష్, సహాయ కార్యదర్శిగా అతిరరాజు శ్రావణ్ ఎన్నికైనట్లు సాట్లపల్లి శ్రీధర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనకు అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ పటేల్ కు కృతజ్ఞతలు తెలుపుతూ, ఆయన తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా తన భాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మున్నూరు కాపు సమాజిక వర్గ అభివృద్ధికి కృషి చేస్తానని శ్రీధర్ పేర్కొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



ప్రజా గొంతుక ప్రతినిధి //షేక్ షాకీర్ //నల్గొండ జిల్లా//

నాగార్జునసాగర్ నియోజకవర్గం// హాలియా మున్సిపాలిటీ//

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ%శీ% 10వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా హాలియా పట్టణంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించిన నాగార్జునసాగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జాతీయ జెండాను

# ఎగరవేసిన ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి

ప్రజా గొంతుక వనపర్తి జిల్లా:



వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి పట్టణంలో ప్రజా పవన్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఎగరవేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి పాల్గొని జాతీయ జెండా ను ఆవిష్కరించడం జరిగింది ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వనపర్తి నియోజకవర్గం ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నేటితో పదేళ్లు పూర్తయిన నేపథ్యంలో ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి సోనియా గాంధీ కి తెలంగాణకు సపోర్ట్ చేసిన సుష్మా స్వరాజ్ కి అమలుపరిచిన మీరా కుమారి కి వారందరికీ వనపర్తి నియోజకవర్గం తరఫున ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇది మొదటి ఆవిర్భావ దినోత్సవం కావడంతో ఈ వేడుకలలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది గడిచిన 10 సంవత్సరాలు గతంలో ఉన్న ప్రభుత్వం ఉద్యమకారులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఉద్యమకారులకు నట్టేట ముంచేశారు గొప్పలు చెప్పడం తప్ప గత ప్రభుత్వం ఏమి చేయలేదు వాళ్ల కుటుంబాలు బాగుపడ్డావి తప్ప ఉద్యమకారులను దరిదాపులకు కూడా రానివ్వలేదు మొన్న జరిగిన ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఉద్యమకారులను గౌరవించుకుంటాంఉద్యమకారులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం జరిగింది ఉద్యమకారులను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ మర్చిపోదు అన్ని విధాలుగా సహకరిస్తాం కావున వనపర్తి నియోజకవర్గం ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు

వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నంది హిల్స్ లో పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది తెలంగాణ ఇచ్చిన తల్లి శ్రీమతి సోనియా గాంధీ కి ప్రత్యేకంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారువనపర్తిపట్టణఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అభిమానులకు అందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య మున్సిపల్ కౌన్సిలర్స్ బి వెంకటేశ్వర్లు చీర్ల సత్యం విభూతి నారాయణ జంపన్న నక్క రాములు భాష నాయక్ లక్ష్మీ రవి యాదవ్ జయసుధ మధు గౌడ్ వినోద్ కుమార్ మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల అధ్యక్షులు అన్ని వార్డుల అధ్యక్షులు సోషల్ మీడియా కన్వీనర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## కోరుట్లలో పట్టణ కాంగ్రెస్ పార్టీ

# ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల



తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలో ఆదివారం కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగ రావు జువ్వడి కృష్ణ రావుల ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ జెండాను ఆవిష్కరించి ఉత్సవాలను ప్రారంభించారు ఈ కార్యక్రమాలలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ తో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం ప్రధాన కార్యదర్శి నజ్జు కార్యదర్శులు మ్యాకల నర్సయ్య ఎంబేరి సత్యనారాయణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీరాముల అమరేందర్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మచ్చ కవిత మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు వసీం యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రిజ్వాన్ కౌన్సిలర్ లు ఎంబేరి నాగభూషణం ఎం డి అన్వార్ గుండోజి శ్రీనివాస్ లోకిని వెంకీ పి ఏ సి ఎస్ ఛైర్మెన్ ఎలిశెట్టి భూమారెడ్డి నాయకులు శీలం వేణుగోపాల్ పుప్పాల ప్రభాకర్ ఆడెపు మధు బలిజ రాజారెడ్డి సంగ లింగం పన్నాల అంజిరెడ్డి పి ఏ సి ఎస్ డైరెక్టర్లు వోలపు రాజేష్ గ డే ల విజయ్ ముబీన్ పాషా మహిళ నాయకురాలు సోగ్రాభి జక్కుల ప్రసాద్ అక్బర్ పేట భాస్కర్ సదుల వెంకటస్వామి పసుల కృష్ణప్రసాద్ తుపాకుల బాజన్న రియాజ్ కడకుంట్ల గంగాధర్ మొగిలి రషీద్ భాయ్ సేనాపతిరాజ్ సుదవేని రవి గ డే ల అశోక్ చిట్యాల లక్ష్మణ్ చిట్యాల లక్ష్మీనారాయణ అప్సర్ ,ాయ్ ధనని లక్ష్మణ్ హన్మంత్ షాహిద్ మొహ్మద్ షేక్ గొల్లపల్లి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ కార్యాలయంలో జాతీయ

# పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి,

ప్రజా గొంతుక వనపర్తి జిల్లా



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈరోజు వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి, జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.జిల్లా ప్రజలకు పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి మీడియా మిత్రులకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 2014, జూన్ 2న, అధికారికంగా ఏర్పడిందన తెలంగాణ రాష్ట్రం నేటితో పదేళ్లు పూర్తి చేసుకుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందడంలో పోలీసుల పాత్ర ఎంతో ఉందని, సమాజంలో ప్రశాంత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ సిబ్బంది మనస్ఫూర్తిగా కర్తవ్య నిర్వహణ చేయాలని, సంఘ విద్రోహుల పట్ల కఠినంగా ఉంటూ, సాధారణ ప్రజలకు భరోసా కల్పిస్తూ ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలందరికీ ఒకే రకమైన సేవలు అందించాలని మరియు అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతగా పనిచేసి , రాష్ట్రంలోనే వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ ఏ ఆర్ శ్రీ వీరా రెడ్డి, వనపర్తి డిఎస్పి శ్రీ జె వెంకటేశ్వరరావు ,డి సి ఆర్ బి డిఎస్పి శ్రీ కృష్ణ కిషోర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీ ముని, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీఅప్పలనాయుడు, శ్రీనివాస్ ఇన్స్పెక్టర్లు ఎస్ ఆర్ ఐ లు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాగొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జూన్ 02





జిన్నారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళు లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిన్నారం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ధమ్మగౌని రవీందర్ గౌడ్ జిన్నారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు అనంతరం తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతాన్ని విడుదల చేశారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలను అర్పించినటువంటి అమరవీరులకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ మరోసారి ధన్యవాదాలు తెలియచేశారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రాజు గౌడ్, గడ్డపోతారు ఎంపీటీసీ జానా బాయమ్మ, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎనగండ్ల నరేందర్ మరియు జిన్నారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు

## తెలంగాణ రాష్ట్ర 11వ అవతరణ దినోత్సవం వేడుకలు



– ముఖ్యఅతిథిగా పాల్గొన్న పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జూన్ 02



పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, మరి వీరులకు ఘన నివాళులు అర్పించిన పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి హాజరైన కార్పోరేటర్ పటాన్చెరు ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు..

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న రాగిడి లక్ష్మారెడ్డి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం పూర్తయిన సందర్భంగా తెలంగాణ భవన్ నిర్వహించిన దశాబ్ది ఉత్సవాలలో తెలంగాణ ప్రదాత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసి, అమరులకు శ్రద్ధాంజలి ఘటించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. అనంతరం ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ60 ఏండ్ల పోరాటానికి ఫలితంగా నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా..త్యాగాల పునాదులపై సిద్ధించిన రాష్ట్రం 'తెలంగాణ'

ఆత్మగౌరవ పాలనతో అభివృద్ధి శిఖరాలను తాకిన ఈ నేల నేడు స్వార్థ ప్రయోజనాల మాటున విలవిల్లాడుతోంది. అమరుల త్యాగాలు తాకట్టుపెడుతుంటే తల్లడిల్లుతోంది

దశాబ్ది అవతరణ ఉత్సవాల వేళ దీనంగా నిట్టూరుస్తూఅమరులు మళ్లీ పుడతారని ఆశగా ఎదురుచూస్తోంది అన్నారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, మరియు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ జాతీయ పతాకావిష్కరణ



ప్రజా గొంతుక పెద్దపల్లి :

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ జాతీయ పతాకావిష్కరణ చేయడం జరిగిందిఇట్టి జాతీయ పతకం ఆవిష్కరణ అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యార్థులకు పుస్తకాలు అందజేయడం జరిగింది.

## జెండా ను ఎగరవేసిన సెక్రటరీ



ప్రజా గొంతుక న్యూస్/కొల్లాపూర్ ఇంఛార్జి/జూన్ 02:-

చిన్నంభావి మండలంలోని గడ్డ బస్వపురం గ్రామంలోనీ గ్రామ పంచాయతీ ఆవరణలో త్రివర్ణ పతాకావిష్కరణ చేసిన సెక్రటరీ ఈ సంధర్భంగా తెలుగు తల్లి కి పూల మాల వేసి పతాకావిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ గిరెడీ రమేష్ రెడ్డి ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, అంగన్ వాడి టీచర్ వెన్నమ్మ, గ్రామ పంచాయతీ సిబ్బంది రామాంజనేయులు, సాయిలు, గ్రామ పెద్దలు,తదితరుల పాల్గొన్నారు.

### తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన

# - పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్, ఐపీఎస్.,(ఐజీ)

ప్రజా గొంతుక పెద్దపల్లి :

రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్, ఐపీఎస్.,(ఐజీ) రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆవరణలో , జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జోన్ ల ప్రజలకు మరియు కార్యాలయ అధికారులకు సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు.

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ,,ఎంతోమంది మేధావుల, ఉద్యమకారుల పోరాటాలు, అమరవీరుల ప్రాణ త్యాగాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని 14 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించి రాష్ట్ర అభివృద్ధి గురించి కృషి చేస్తూ అభివృద్ధి పదంలో నడుస్తున్నామన్నారు. సమాజంలో శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. ప్రస్తుతం అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందుతుందని తెలంగాణ అభివృద్ధిలో పోలీస్ శాఖ అన్ని స్థాయిలలో భాగస్వామ్యం అవుతూ శాంతిభద్రతల పరిరక్షణలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని, రాష్ట్ర అవతరణ సందర్భంగా అమరుల త్యాగాల స్ఫూర్తితో ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించాలని పోలీసులకు సీపీ సూచించారు. తెలంగాణ ఉద్యమంలో ఎందరో అమరుల త్యాగధనుల ఫలితం ఈ ఆవిర్భవ దినోత్సవం అని వారిని ఎప్పుడూ మనం స్మరిస్తూ ఉండాలి, వారి త్యాగ ఫలం ద్వారా మనం ఈరోజు ఎంత స్వేచ్ఛగా స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపినారు. ప్రజలకు రాజ్యాంగం కల్పించిన చట్టం ప్రకారం నీతి నిజాయితీతో పారదర్శకతతో ధనిక పేద తేడా లేకుండా ప్రజలందరినీ సమానంగా చూసి పనిచేసి ప్రజల్లో మంచి పేరు పేరు ప్రఖ్యాతులు సాధించినప్పుడే ప్రజల మన్ననలు పొందగలమని తెలిపినారు. పోలీసులు నిరంతరం శాంతిభద్రతలు కాపాడటంలో ఎంతో శ్రమించి ప్రజల రక్షణ కోసం శ్రమించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ ఎలాంటి లా అండ్ ఆర్డర్ సమస్యలు లేకుండా తెలంగాణ పోలీసులు దేశంలోనే అత్యున్నత ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్న పోలీస్ వ్యవస్థగా పేరు పొందినది అని తెలిపారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలు తెలుసుకుని చట్ట పరిధిలో పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందే విధంగా పనిచేయాలని అన్నారు. అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు స్పెషల్ బ్రాంచ్ ఏసిపి ఎస్.వి.రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్ ఏ ఆర్ ఏ సి పి సురేంద్ర, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు సిసిఆర్ బి ఇన్స్పెక్టర్ బి స్వామి ట్రాఫిక్ పెద్దపెల్లి ఇన్స్పెక్టర్ బి సత్యనారాయణ, రామగుండం సీఐ అజయ్ బాబు, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజమౌళి ఆర్ ఐ ఎన్ టి ఓ రామగుండం కే మధుకర్ ఆర్ ఐ ఎన్ టి ఓ బెల్లంపల్లి సంపత్ గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐ సుగుణాకర్, టాస్క్ ఫోర్స్ ఎస్సై లచ్చన్న నీలువ ఎస్సై బి శ్యామ్ పటేల్ శ్రీరాంపూర్ ఎస్సై ఎం సంతోష్ సంధ్య సిపిఓ సూపర్డెంట్ ఎం తిరుపతి ఏ ఎస్ ఐ సుల్తానాబాద్ టి లక్ష్మణ్ ఏ ఆర్ ఎస్ ఐ కార్ బెల్లంపల్లి, ఎం విద్యాసాగర్ సీనియర్ అసిస్టెంట్ సిపిఓ రామగుండం సిహెచ్ పవన్ రాజ్ జూనియర్ అసిస్టెంట్ సిపిఓ రామగుండం రజిత జూనియర్ అసిస్టెంట్ సిపిఓ రామగుండం, ఎన్ రమేష్ హెడ్ కానిస్టేబుల్ ఫింగర్ప్రింట్ పెద్దపల్లి ఎం సత్యనారాయణ హెడ్%జ%



కానిస్టేబుల్ రాముని ట్రాఫిక్ ఇన్ సుధాకర్ హెడ్ కానిస్టేబుల్ పుత్కపల్లి పిఎస్ సిహెచ్ వెంకటేశ్వర్లు హెడ్ కానిస్టేబుల్ రామగుండం పిఎస్ ఎం రవి హెడ్ కానిస్టేబుల్ స్పెషల్ బ్రాంచ్ రామగుండం అలీబిన్ సాలె స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ రామగుండం, రిజ్వాన్ స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ రామగుండం ఇన్ అంజయ్య హెడ్ కానిస్టేబుల్ సి ఎ ఆర్ రామగుండం ఎస్ శంకర్ హెడ్ కానిస్టేబుల్ సి ఏ ఆర్ రామగుండం ఎస్ సంజీవరావు సి ఏ ఆర్ బెల్లంపల్లి, కే రాము హెడ్ కానిస్టేబుల్ ఐటికో రామగుండం బి రాజేంద్ర హెడ్ కానిస్టేబుల్ ఐ టి అండ్ సి రామగుండం ఎన్ తిరుపతి హెడ్ కానిస్టేబుల్ పిసిఆర్ రామగుండం కే సంపత్ కానిస్టేబుల్ కుమార్ టాస్క్ ఫోర్స్, ఈ సురేష్ కానిస్టేబుల్ మంచిర్యాల్ ట్రాఫిక్ పిఎస్ జె రమేష్ కానిస్టేబుల్ కమాన్పూర్ పిఎస్ డి ప్రవీణ్ కుమార్ కానిస్టేబుల్ సి ఏ ఆర్ రామగుండం టి కొమురయ్య సి ఏ ఆర్ బెల్లంపల్లి బి రాజేందర్ కానిస్టేబుల్ సి ఏ ఆర్ బెల్లంపల్లి ఎస్ తిరుపతి కానిస్టేబుల్ సి ఏ ఆర్ బెల్లంపల్లి కే తిరుపతి సిసిఆర్బి రామగుండం ఎన్ శ్రీనివాస్ సిసిఆర్బి రామగుండం ఎం సంజీవ్ యాదవ్ సైబర్ క్రైమ్ రామగుండం కానిస్టేబుల్ కోటపల్లి పిఎస్ ఎం భరత్ కానిస్టేబుల్ మంచిర్యాల్ పిఎస్ కే సునీల్ కానిస్టేబుల్ దండేపల్లి పిఎస్ డి బ్రహ్మచారి హొంగార్డు రామగుండం సిహెచ్ సహదేవులయ్య హొంగార్డ్ రామగుండం లకు సిపి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది

**పోలీస్ సేవా పతకం**

పొందిన కాంపెల్లి లింగయ్య ఏ ఆర్ ఎస్ ఐ సి ఆర్ రామగుండం, నీరటి రామరాజు ఏఎస్ఐ ట్రాఫిక్ మంచిర్యాల్, మామిడి రాజన్న ఏఎస్ఐ తాళ్ల గురజాల, నేరెళ్ల వేణుగోపాల్, హెడ్ కానిస్టేబుల్ ట్రాఫిక్ రామగుండం మహమ్మద్ ఇఫ్తాఉర్హమ్మద్ హెడ్ కానిస్టేబుల్ లక్షేడ్ పెట్, నాయక్ అజ్మీర గంగయ్య హెడ్ కానిస్టేబుల్ దండేపల్లి,

**ఉత్తమ సేవా పతకం**

పొందిన ఏ ఆకుల సత్తయ్య, హెడ్ కానిస్టేబుల్ సిసిఎస్ మంచిర్యాల్ మరియు
మహోన్నత సేవ పతకం

పొందిన ఏ శారద %ఔాంఱ% గోదావరిఖని టూ టౌన్ గార్లకు రామగుండం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా మెడల్స్ అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పర్సనల్ డిసిపి అడ్మిన్ సి రాజు స్పెషల్ బ్రాంచ్ జెసిపి రాఘవేంద్రరావు గోదావరిఖని రమేష్, టాస్క్ ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి ట్రాఫిక్ ఏసిపి జాడి నరసింహులు ప్రతాప్, సురేందర్, ఏవో అశోక్ కుమార్, సిఐలు ఇన్స్పెక్టర్లు ఆర్ఐ లు, సూపరిండెంట్ లు ఆర్ఎస్ ఎస్ఐ లు,ఎస్సైలు సిపిఓ సిబ్బంది స్పెషల్ పార్టీ సిబ్బంది ఏఆర్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## దశాబ్ది కాలం పూర్తి చేసుకున్న తెలంగాణ రాష్ట్రం...



**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

ప్రజా గొంతుక పెద్దపల్లి :

సుదీర్ఘ పోరాట ఫలితంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం నేడు దశాబ్ది కాలాన్ని పూర్తి చేసుకుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు

ఆదివారం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేడుకలలో పాల్గొన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ముందుగా జిల్లా కలెక్టర్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకం ఆవిష్కరించారు.

## ఆవిర్భోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా జడ్జి బి.ప్రతిమ

ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ జిల్లా :



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమ జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, న్యాయమూర్తులకు, న్యాయవాదులకు రాష్ట్ర ఆవిర్భోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మొదట జిల్లా జడ్జి కి పోలీసులు వందన స్వీకారం చేశారు. కరీంనగర్ అసోసియేషన్ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శి లు పివి రాజ్ కుమార్, బేతి మహేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సందర్భంగా జిల్లా జడ్జీ ప్రతిమ చేత కేక్ కట్ చేయించారు ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తులు, సబ్ జడ్జి, మున్సిఫ్ మెజిస్ట్రేట్లు, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయ వాదులు, మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, న్యాయవాదుల గుమస్తాలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ప్రజా గొంతుక ప్రతినిధి /డిండి:

తెలగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా డిండి మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో తహసిల్దార్ కార్యాలయంలో వివిధ కార్యాలలాలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం జరిగింది.తెలంగాణ తల్లి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తిరుపతయ్య ఎంపీడీవో డాన్యాలు ఏ పి ఎం సీసీలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాలు అధిక ధరలకు అమ్మినచో షాపు లైసెన్స్ రద్దు చేస్తాం



**విత్తన విక్రయ దారులను హెచ్చరించిన ఏవో గంగా జమున**

ప్రజా గొంతుక ప్రతినిధి శాయంపేట జూన్ 02/06

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం లో కలెక్టర్ ఆదేశాల మేరకు రోజువారి తనిఖీలో భాగంగా ఏవో గంగాజమున మండల కేంద్రంలోని భాస్కర ఎరువుల డిపోను తనిఖీ చేశారు ఇందులో భాగంగా విక్రయ రికార్డులను పరిశీలించి విత్తన కనుగొలను తప్పనిసరిగా రికార్డులలో పొందుపరచుకోవలెను మరియు విత్తనాలు అధిక ధరలకు అమ్మినచో షాపు లైసెన్సు రద్దు చేస్తామని యజమానిని హెచ్చరించి స్టాకు బోర్డులను మరియు ధరల పట్టికను షాప్ ముందు పొందుపరచలని తెలిపారు ఒకవేళ విత్తనాలు మందులు అధిక ధరలకు అమ్మినచో చట్టరీత్యా చర్యలు తీసుకోబడును అని షాపు యజమానిని హెచ్చరించారు

**ముఖ్యంగా రైతులు**

పత్తి సాగులో మేలైన యాజమాన్య పద్ధతితోనే దిగుబడులు సాధించవచ్చు మరియు పంట యొక్క దిగుబడి నేల స్వభావం నీటి నీటి వసతి విత్తనాలు పెట్టే పద్ధతి ఎరువుల చీడపీడ నివారణ మొదలగు వాటిపై ఆధారపడి ఉంటుంది కావున ఒకేరకమైన విత్తనం కోసం పోటీపడకుండా మార్కెట్లో లభ్యమైన అన్ని రకాల మేలు అయిన విత్తనాలు వాడుకోవచ్చని రైతులకు సూచించారు ఒకవేళ విత్తన ప్యాకెట్ ధర 864 రూ. ల కంటే మించి తీసుకున్నచో వెంటనే వ్యవసాయ అధికారికి తెలియ చేయగలరు అని రైతులకు సూచించారు

## ఘనంగా తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవం



ప్రజా గొంతుక న్యూస్/కొల్లాపూర్ ఇంఛార్జి/జూన్ 02:-

చిన్నంబావి మండల కేంద్రంలోని వాల్మీకి చౌరస్తా లో తెలంగాణా ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనీ జాతీయ జెండాను ఎగురవేసిన చిన్నంభావి మండల అధ్యక్షుడు చంద్ర శేఖర్ యాదవ్ వేడుకలకు ముఖ్య అతిథిగా కొత్త కళ్యాణ్ రావు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది.ఈ సంధర్భంగా కొత్త కళ్యాణ్ రావు మాట్లాడుతు మండల ప్రజలకు తెలంగాణా ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణా ఏర్పడి పదేళ్లు పూర్తయిన నేపథ్యంలో ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ఇచ్చిన తల్లి సోనియా గాంధీ కి తెలంగాణకు మద్దతు ఇచ్చిన సుష్మా స్వరాజ్ కు అమలుపరిచిన మీరా కుమారి కి వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.బలిదానాల తోటి త్యాగాల తోటి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని కానీ గత ప్రభుత్వం ఉద్యమకారులను అమరులను గుర్తించలేదని ప్రస్తుత ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చంద్ర శేఖర్ యాదవ్,సీనియర్ నాయకులు కొత్త కళ్యాణ్ రావు,జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీ లత రెడ్డి,పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎమ్మెల్సీ నవీన్ కుమార్,రెడ్డికిశుభాకాంక్షలు తెలియజేసిన...

**ఇటిక్యాల ఎంపీపీ జి స్నేహ శ్రీధర్ రెడ్డి.**

ప్రజా గొంతుక న్యూస్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.



ఉమ్మడిమహబూబ్,నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో నవీన్ కుమార్ రెడ్డిని (111) ఓట్ల అత్యధిక మెజార్టీ తో విజయం సాధించిన,నవీన్,కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఇటిక్యాల ఎంపీపీ జి.స్నేహ శ్రీధర్ రెడ్డి.

ఉపఎన్నికలలోఓటేసినఇటిక్యాలమండలంలోనిజడ్పీటీసీ,ఎంపీటీసీలకు,ప్రత్యేకధన్యవాదాలుబిఆర్ఎస్,పార్టీఅలంపూర్ నడిగడ్డ ముద్దుబిడ్డ ఉమ్మడిమహబూబ్, నగర్ఎమ్మెల్సీచల్లావెంకట్రామిరెడ్డి,అలంపూర్,శాసనసభ్యులు విజయుడు ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్,నగర్,స్థానికసంస్థలఎమ్మెల్సీ గెలుపు జెండాఎగురవేయటంశుభపరిణామం.కెసిఆర్,బలపరిచిన నవీన్ కుమార్ రెడ్డి (111)ఓట్లతేడాతోగెలుపొందటం చూస్తే గులాబీ శ్రేణులఅంకుటిత,పటిష్టం ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చునని,వారన్నారు. భవిష్యత్తులో కూడా గులాబీ శ్రేణులు అందరూ ఏకతాటిపై నడిచి ప్రజల గుండెల్లో గులాబీజెండాకుసుస్థిరస్థానం కల్పించేందుకు కృషిచేయాలనిఇటిక్యాల ఎంపీపీ స్నేహ శ్రీధర్ రెడ్డి అన్నారు.

## శ్రీ బాలాజీ స్వీట్ హౌస్ బేకరీ ప్రారంభించిన భరత్ సింహారెడ్డి




ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి సుదర్శన్ రెడ్డి నగర్ లో ముత్యాలు యాదవ్ నూతనంగా ఏర్పాటు చేసిన బాలాజీ మిఠాయి బండార్ బేకరీ ప్రారంభోత్సవ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమంలో నార్లకంటి దుర్గయ్య, వీరా రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నాగదీప్ గౌడ్, మానస్,వర్మ, శ్యామ్, నర్సింహా, శివ తదితరులు పాల్గొన్నారు.

## పాలకులనిర్లక్ష్యంతోఅలంకరణకు నోచుకోని అమరవీరుల స్థూపం.

**బాధ్యులైనఅధికారుల పై చర్యలుతీసుకోవాలని డిమాండ్.**

**ఎమ్మార్పీఎస్ జాతీయ సభ్యులు కొంకలభీమన్న**

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్

గద్వాల జిల్లా.



తెలంగాణరాష్ట్రఅవతరణ దశాబ్ది ఉత్సవాలలో వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ లోచిన్నబోయిన అమరవీరుల స్థూపం. అమరుల త్యాగాలనుగుర్తిస్తూ,వడ్డేపల్లి మున్సిపల్ లోని శాంతినగర్ లో నిర్మాణం అయిన అమరవీరుల స్థూపం సాక్షాత్తూ నిండు దశాబ్ది ఉత్సవాలలో అలంకరణకునోచుకోలేదంటే అధికారులకుఅమరవీరుల పట్ల ఏపాటి గౌరవంవుందోఇట్టేతెలుసుకో వచ్చునిఎమ్మార్పీఎస్ జాతీయ సభ్యులు కొంకలభీమన్నమండిపడ్డారు.

ఈవిషయంగురించిస్థానిక మున్సిపల్ కమీషనర్ నుకానీ,మండలతహసీల్దార్ దృష్టికి తీసుకెళితే ఒకరిపై ఒకరు సాకులు చెప్పడం ఎంతవరకు సమంజసమని కొంకల భీమన్నతీవ్రంగామండిపడ్డారు. దశాబ్దిఉత్సవాలలోఅమరవీరులకుఇచ్చేవిలువఇదేనాఅని,సాధించుకున్నతెలంగాణస్వరాష్ట్రంలో అమరవీరుల త్యాగాలు గుర్తుకరాలేదా అని ఆయన బాధ్యులైన అధికారులను సూటిగా ప్రశ్నించారు. ఖంగుతిన్న సామాన్య ప్రజలు,ఇంతకీ వీళ్ళు ఆంధ్ర అధికారులా - తెలంగాణ అధికారులా అంటూ రోడ్డున పోయే పాదచారులసైతంవిస్మయానికిగురిఅవుతున్నారనీఆయనమండిపడ్డారు.

బాధ్యులైనఅధికారులపైజిల్లా కలెక్టర్ వెంటనే అమరవీరులస్థూపంపట్ల అలంకరణ దృష్టిపెట్టని స్థానిక మున్సిపల్ కమీషనర్,ను,తహసీల్దార్ ను వెంటనే సస్పెండ్ చేయాలనికొంకలభీమన్నడిమాండ్,చేశారు. విధులపట్లనిర్లక్ష్యంవహించిన అధికారులపై చర్యలుతీసుకొనిపక్షంలోభారీనిరసన ,ధర్నాకార్యక్రమాలుచేపడుతామనిఎమ్మార్పీఎస్ఉద్యమజాతీయసభ్యులుకొంకలభీమన్న అన్నారు.

## రాష్ట్ర అవతరణ వేడుకలకు జిల్లా నుంచి 94 మంది హాజరు...




### - జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్

ప్రజా గొంతుక పెద్దపల్లి :

హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు హాజరయ్యేందుకు జిల్లా నుంచి 19 మంది అమరవీరుల కుటుంబ సభ్యులు, 75 మంది తెలంగాణ ఉద్యమకారులు హాజరయ్యారని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రవీందర్ తెలిపారు

ఆదివారం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ అమరవీరుల కుటుంబాలు, తెలంగాణ ఉద్యమకారులు పెద్దపల్లి నుంచి హైదరాబాద్ కు ఆదివారం ఉదయం బయలుదేరి వెళ్లారు

జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమానికి 5 కార్లలో 19 మంది అమర వీరుల కుటుంబ సభ్యులు , ఒక బస్ లో 51 మంది ఉద్యమకారులు, నాలుగు ఇతర వాహనాల్లో మరో 24 మంది ఉద్యమ కారులు హైదరాబాద్ సభకు బయలుదేరి వెళ్ళడం జరిగిందని తెలిపారు

తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులకు, తెలంగాణ ఉద్యమకారులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడంతో పాటు, హైదరాబాద్ లోని సభకు హాజరై తిరిగి మళ్లీ పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చేరుకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో కొలన్ హన్మంత్ రెడ్డి


ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దశాబ్ది వేడుకలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో ఘనంగా నిర్వహించారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి నియోజకవర్గం లోని పలు డివిజన్లలో మొదటిగా తెలంగాణ 4 కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేరి మువ్వన్నెల జెండా ఎగురవేసి అమరవీరులకు నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు చేసిన సంక్షేమాలను గుర్తు చేసారు తెలంగాణ పోరాటంలో అసువులుబాసిన అమరుల త్యాగం చిరస్మరణీయం అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ గత 10 సంవత్సరాలుగా గడీల పాలైందని తెలుసుకున్న ప్రజలు తిరిగి కాంగ్రెస్ కు పట్టం కట్టారని ప్రజల నమ్మకాన్ని వొమ్ము చేయమని ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి , మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి , బి బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి , ఎన్ ఎమ్ సీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి , డీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రావణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, గణేష్, శ్రీధర్ రెడ్డి , మధుసూదన్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు,



ఎన్ఎస్యుఐ నాయకులు, మైనారిటీ నాయకులు, సేవాదళ్ నాయకులు, ఎస్సీ ఎస్టీ సెల్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### ములుగు కలెక్టరేట్లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు జూన్ 2 : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ములుగు కలెక్టరేట్ కార్యాలయంలో అంగరంగ వైభవంగా జరిగాయి. వేడుకలకు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి విచ్చేసి అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ఉద్యమ అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ ఇలా త్రిపాఠి నకు పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు.

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా ఎస్పీ శబరిష్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకల సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటాలలో అమరులైన వారందరిని స్మరించుకుంటూ,జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్య క్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగంలో కలెక్టర్ వివరించారు. ఈ వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ లు పి.శ్రీజ , సి హెచ్ మహేందర్ జి, ఆర్ డి ఓ సత్యపాల్ రెడ్డి, అదనపు ఎస్పీ సదానందం , డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, ఎస్ సి కార్పొరేషన్ చైర్మన్ తుల రవి , సివిల్ సప్లై మేనేజర్ బి.రాంపతి , కలెక్టరేట్ పరిపాలన అధికారి అల్లం రాజకుమార్, వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు , ప్రజలు , మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



### షాద్ నగర్ నియోజకవర్గం

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు

షాద్ నగర్/ ప్రజా గొంతుక ప్రతినిధి

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, మరియు దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తొలి దశ,మలిదశ ఉద్యమకారులను గుర్తించి వారి యొక్క ఉద్యమ కాలం నాటి గుర్తులను,జ్ఞాపకాలని పంచుకుని ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అప్పటి టీజేఏసీ కీలక నేతలు జనార్ధన్,టీజీ,శ్రీనివాస్, నక్క బాల్ రాజ్, కరుణాకర్, శ్రీధర్ రెడ్డి లు మాట్లాడుతూ...అన్ని వర్గాల ప్రజలతోపాటు, అందరిని ఏకతాటిపైకి తేవడానికి తెలంగాణ రాష్ట్రం సిద్ధించడానికి టిజేఏసీ కీలక భూమిక పోషించిందని అన్నారు. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ పది సంవత్సరాల వరకు నామమాత్రంగా కూడా ఉద్యమకారులను గుర్తించకపోవడం చాలా బాధాకరమని అన్నారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వ%శీ% ప్రత్యేక చొరవ తీసుకొని ఉద్యమకారులను సన్మానించడం,ఉద్యమకారులకు దక్కిన గౌరవంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, ఫరూఖ్ నగర్ మండల ఎంపీపీ ఇద్రీస్, ఫరూఖ్ నగర్ జడ్పిటిసి పి. వెంకట్రాంరెడ్డి,అందే బాబయ్య, కేశంపేట జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి తదితరులు మరియు ఎంపీడీవో కార్యాలయ అధికారులు పాల్గొని ఉద్యమకారులకు శుభాకాంక్షలు తెలిపారు.



## ఘనంగా ఆవిర్భవ దినోత్సవ వేడుకలు...







ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండలం లోని తహసీల్దార్ కార్యాలయం లో తహసిల్దార్ యాకన్నా మరియు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కునారపు రేణుకా దేవి మహిళా సమాఖ్య భవనం వద్ద ఏపీఎం లతమంగేశ్వరి ఎస్సారెస్పీ కార్యాలయం వద్ద డిఈ భాస్కర్ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ షాహాబజ్ ఖాన్ అదేవిధంగా వివిధ ప్రభుత్వం కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అలాగే వివిధ గ్రామాలలో వివిధ పార్టీల ఆధ్వర్యంలో జాతీయ జెండాలు ఎగరవేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ,, తెలంగాణ రాష్ట్రం అవతరించడం నేటికీ 10 సంవత్సరములు గడిచాయని రాష్ట్రం ఏర్పాటానికి ఎందరో మహానుభావుల త్యాగాల వలన తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని వారన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి తిరుపతి ఎంపీ ఓ కే భాస్కర్ ఎంపీటీసీ బోడకుంట లక్ష్మి చిన్న స్వామి, సూపర్డెంట్ శ్రీధర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ నర్సింగం, ఏఎస్ఐ సుధాకర్ సీనియర్ అసిస్టెంట్ వెంకట చారి, జూనియర్ అసిస్టెంట్లు అనిల్ కుమార్, సతీష్, ప్రసాద్, ఈజీఎస్ ఇన్చార్జి శ్వేత సీసీలు శ్రీనివాస్ విజయ పోలీస్ సిబ్బంది ఇతర కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యమ కారులను సన్మానించుకోవడం మన బాధ్యత.



### మున్సిపాలిటీలో మురిసిన తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు.

### తొలి దశ ఉద్యమకారులను ఘనంగా సన్మానించిన మున్సిపాలిటీ అధికారులు.

### హాజరైన ఎమ్మెల్యే, చైర్మన్, టిఆర్ఎస్.యువ నాయకులు.

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

ఉద్యమ కారులను సన్మానించుకోవడం మన బాధ్యత అన్నారు ఎమ్మెల్యే,మున్సిపల్ చైర్మన్.. ఆదివారం తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ కొందుటి నరేందర్,అలనాటి తొలి దశ తెలంగాణ ఉద్యమ కారులు నాగిళ్ల గోపాల్ గుప్త బాల్రెడ్డి హాజరయ్యారు. ఇందులో భాగంగా ముందుగా ఎమ్మెల్యే శంకర్,మున్సిపల్ చైర్మన్ నరేందర్ జెండావిష్కరణ చేయడం జరిగింది. అనంతరం తెలంగాణ తొలి దశ ఉద్యమకారులు నాగిళ్ల గోపాల్ గుప్త బాల్రెడ్డి తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి అన్ని పార్టీల నాయకుడుతో పాటు టిఆర్ఎస్ యువ నాయకుడు మురళీకృష్ణ యాదవ్ హాజరయ్యారు.

# పార్టీలకు అతీతంగా ఉద్యమకారులకు గుర్తింపు..

గత వైభవ జ్ఞాపకం.. దశాబ్దాల ఉత్సవం..

వైభవంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు..

తహసీల్దార్ కార్యాలయం దగ్గర ఎగిరిన జాతీయ జెండా..

తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేసిన తహసీల్దార్ ప్రభులు..



ప్రజాగొంతుక,చౌడాపూర్:తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగస్వాములైన తొలి,మలిదశ ఉద్యమకారులను గౌరవించుకుంటూ తహసీల్దార్ ప్రభులు ఆధ్వర్యంలో చౌడాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో దశాబ్ద ఉత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ ప్రభువులు జాతీయ జెండాను ఎగరవేశారు.పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొన్నారు.

తాసిల్దార్ ప్రభువులు మాట్లాడుతూ

ఉద్యమకారులతోనే భవిష్యత్తు..

ఒకనాడు స్వాతంత్ర ఉద్యమంతో తెల్లదొరలను తరిమి కొట్టి,మన దేశాన్ని నిలబెడితే,తర్వాత కాలంలో తెలంగాణ పోరాటం ద్వారా ఉద్యమకారులు ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని అలాంటి వారికి సముచిత గౌరవాన్ని ఇస్తూ, తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి,ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొనాలని మాట్లాడడం జరిగింది.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ...

తొలి దశ ఉద్యమంలో ఎంతో మంది వీరులు చేసిన కృషిని వివరించారు.ఉద్యమాలలో పాలుపంచుకొని శ్రమించిన ఉద్యమకారులకు కనీస గుర్తింపు కరువైందని,కాంగ్రెస్ పార్టీ వచ్చాక సముచిత గౌరవం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని స్పష్టం చేశారు.

పిఏసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు మాట్లాడుతూ...

తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది అమర వీరులు జైలుకు కూడా వెళ్లి నానా కష్టాలు అనుభవించారన్నారు.మహాతల్లి సోనియాగాంధీ తెలంగాణ బాధను అర్థం చేసుకొని ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారని అన్నారు.

జడ్పీటీసీ రాందాస్ నాయక్ మాట్లాడుతూ...

తెలంగాణ ఎన్నో పోరాటాల ఫలితంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు అవుతుంది. సమాజంలో శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు.ప్రస్తుతం అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందుతుందని తెలంగాణ ఏర్పడిన తర్వాత అనేక రకాల వసతులు నీళ్లు,నిధులు,నియమకాలు,పోలీస్ శాఖలో నూతన వాహనాలతో పాటు,కొత్త పోలీస్ భవనలు సమకూర్చుకోవడం జరుగుతుందని ప్రస్తుతం ఆధునిక టెక్నాలజీ పెరిగింది అని, సాంకేతికంగా భారతదేశంలోనే తెలంగాణ పోలీస్ నెంబర్ వన్ గా ఎదిగిందని ఇవన్నీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సమకూర్చుకోవడం జరిగింది. కావునా తెలంగాణ రాష్ట్రం ఎందరో మహానుభావుల త్యాగల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని వారిని స్మరించుకుంటూ దశాబ్ది ఉత్సవాలను చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రభులు,ఆర్ ఐ వెంకటగిరి,సినియర్ అసిస్టెంట్ లింగప్ప,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అశోక్ కుమార్,జడ్పీటీసీ రాందాస్ నాయక్,పిఏసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిమ్య నాయక్,పంచాయతీ కార్యదర్శి రాజీ రెడ్డి,చౌడపూర్ ఏఈఓ విశ్వనాథ్,గ్రామ పెద్దలు కొత్త రంగారెడ్డి,శివకుమార్,పరిగి అశోక్,పాల నర్సింలు,ఎరుకలి కృష్ణయ్య,పోలీస్ బృందం,ఆయ పార్టీల రాజకీయ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పులకించిన ప్రకృతి జనసంద్రమైన ట్యాంక్‌బండ్



-అలరించిన కళాప్రదర్శనలు

- భారీ వర్షంలోనే తిలకించిన గవర్నర్, సీఎం

హైదరాబాద్‌బ్యూరో:

తెలంగాణ రాష్ట్రావతరణ వేడుకలకు ప్రకృతి పులకించింది%ఔ%.ఓవైపు త్రివర్ణ కాంతులీనుతున్న పాలనా సంస్కరణాలయం సచివాలయం%ఔ% దానికి కుడివైపున తెల్లటి పాలరాళ్ల ధగధగలతో నౌబత్ పహాడ్ మీద కొలువైన బిర్లా మందిర్%ఔ%ఎడమవైపు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నిలువెత్తు శిలా విగ్రహం%ఔ% ఆ ఎదురుగానే సంజీవయ్య పార్క్‌లో భారీ త్రివర్ణ పతాకం రెపరెపలు, ఎదురుగా ట్యాంక్‌బండ్%ఔ%దాని మధ్యలో శాంతిమూర్తి తథాగత గౌతమ బుద్ధుని ప్రతిరూపం%ఔ%దానికి ముందు భారీ వేదిక. తెలంగాణ రాష్ట్రావతరణ వేడుకల కార్నివాల్ కోసం తరలివచ్చిన అశేష ప్రజానీకం. హాజరైన గవర్నర్ రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా యావత్ యంత్రాంగం అక్కడే కొలువైంది. కళాకారుల డప్పు సప్పుళ్లు, రసరమ్య నాట్యవిలాసాలు, జానపద పదఘట్టనలు, అలరించే హావభావాలతో ఆద్యంతం ఆకట్టుకున్నాయి. స్వయం సహాయక గ్రూపుల మహిళలు ఏర్పాటు చేసిన హస్తకళలు, వస్త్రాలు, తినుబండారాల స్టాల్స్ ఆహూతులను ఆకర్షించాయి. పీ%ఔ%పీ%ఔ%అంటూ చిన్న పిల్లలు ఊదే బూరలను కుర్రాళ్లు ఊదుతూ చేసిన హడావిడి, అలజడి ముచ్చట గొలిపింది. సీఎం, గవర్నర్ వేదిక మీదకు రాగానే ప్రకృతి ఒక్కసారిగా పులకించి, వర్షం రూపంలో అందర్నీ తడిపి ముద్ద చేసి సంబురపడింది. ఆ వర్షంలోనే కళాకారులు తమ కళారూపాల్ని ప్రదర్శించారు. వేదికపైనున్న సీఎం, గవర్నర్, మంత్రుల చుట్టూ గొడుగులు వెలిసాయి. అంతటి భారీ వర్షంలోనూ వారు ఆసక్తిగా వేడుకలను తిలకించారు. జాతీయ పతాకాలు చేబూని శిక్షణా పోలీసులు నిర్వహించిన 'ఫ్లాగ్ వాక్' వర్షం కారణంగా 'ఫ్లాగ్ రన్'గా మారింది. సాయంత్రం ఏడు గంటలకు ప్రారంభమైన వేడుకలను దాదాపు గంటసేపు వర్షంలోనే నిర్వహించారు. అతిథులు సంతోష సంబురంలో తడిసి ముద్దవుతూనే వీక్షించారు. ఆ పులకించిన ప్రకృతి వర్షధారలోనే 'జయజయహే తెలంగాణ' రాష్ట్ర గేయ రచయిత అందెశ్రీ, సంగీత దర్శకులు కీరవాణిని గవర్నర్, సీఎం సత్కరించారు. ఈ సందర్భంగా 12 నిముషాలు నిడివిగల పూర్తి గేయాన్ని సీఎం ఆవిష్కరించారు. కారు మబ్బులకు చిల్లుపడి భోరున కురుస్తున్న వర్షంలో ట్యాంక్‌బండ్ నీళ్ల మధ్యలోని బుద్ధుని విగ్రహం వద్దనుంచి పేల్చిన బాణాసంచా లయబద్ధ విన్యాస శబ్దాలు విచిత్ర అనుభూతుల్ని మిగిల్చాయి.

## ఓకే ఒక్కడు నవీన్ రెడ్డి.

మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గెలుపు.

బీఆర్ఎస్ కు మరింత బలం:మున్సిపల్ 24వార్డులో సంబరాలు.

షాద్ నగర్/ ప్రజా గొంతుక ప్రతినిధి



షాద్ నగర్:ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గెలుపు బీఆర్ఎస్ కు మరింత బలాన్ని ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు మున్సిపల్ 24వార్డు కౌన్సిలర్ రేటికల్ నందీశ్వర్..మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉపఎన్నికలో బీఆర్ఎస్ గెలుపొందడం పట్ల పట్టణంలో పార్టీ శ్రేణులు గెలుపు సంబరాలు ఘనంగా చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నవీన్ రెడ్డి గెలుపుతో బీఆర్ఎస్ పార్టీకి మరింత బలాన్ని ఇచ్చినట్లు అయ్యిందన్నారు.రాబోయే రోజుల్లో మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని సంతోషం ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సంబరాలలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో మాదిగలదే కీలకపాత్ర



ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ

మాదిగ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా ముఖ్య కార్యకర్త సమావేశం చండూరు పట్టణంలో నిర్వహించారు.

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కురుపాటి సుదర్శన్ మాదిగ హాజరై స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.....

తెలంగాణ ఉద్యమంలో మాదిగలదే కీలకపాత్ర అని ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవిని ఉద్దేశించి జాతీయ అంతర్జాతీయ సంస్థలు ప్రచురించాయి,ఒకవైపు విద్యార్థి ఉద్యమాన్ని తెలంగాణ వ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలు కాలేజీల విద్యార్థులను తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించే విధంగా ఉద్యమం నడుపుతూనే మరోవైపు తన మాదిగ జాతిని కూడా ఉద్యమంలో కీలక పాత్ర పోషించే విధంగా కృషి చేశాడు అని సుదర్శన్ అన్నారు.అంత గొప్ప ఉద్యమం నడపడంతో పాటు 200 పైగా కేసులు వందల రోజులు జైలు జీవితం అనేక నిర్బంధాలు లాటి దెబ్బలు భరించి తెలంగాణ సాధనలో కేసీఆర్ కు సమానంగా నిలిచిన డాక్టర్ పిడమర్తి రవికి కాంగ్రెస్ ప్రభుత్వంలో సరైన గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈనెల 21వ తారీఖున పిడమర్తి రవి నాయకత్వంలో మాదిగల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో మాదిగలకు జనాభా ప్రతిపాదికన 12 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ఏకైక డిమాండ్ తో చండూరులో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశానికి నాగార్జునసాగర్ నియోజకవర్గ మాదిగ జేఏసీ అధ్యక్షులు బుడిగపాక లక్ష్మణ్,మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు మేడి చంద్ర స్వామి,దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు శెట్టిపల్లి చిరంజీవి,నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు వెంకట్,దేవరకొండ నరేష్, మిర్యాలగూడ నియోజకవర్గం అధ్యక్షులు వీరస్వామి, మరియు వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ను ఆవిష్కరించిన పిఏసిఎస్ చైర్మన్



ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో కార్యాలయం, వద్ద ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం జాతీయ జెండాను, పిఏసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ ఎగురవేశారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలుతెలియజేశారు.కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ రాధా, పిఏసిఎస్ డైరెక్టర్లు, సీఈవో బాలస్వామి తదితరులు పాల్గొన్నారు

## హైదరాబాద్ గోశాల నుండి మడక కు ఆవులు....



ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండలం సమర్థ సద్గురు నారాయణ గోశాల జియాగూడ హైదరాబాద్ వారి ద్వారా పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం లోని మడక గ్రామ రైతులకు రెండు జతల ఎడ్లు, 14 ఆవులు గోశాల వారు అందించారు ఈ సందర్భంగా మడక గ్రామంలో మాజీ ఎంపిటిసి ఆవుల ముత్తయ్య మాట్లాడుతూ,, పశు సంరక్షణలో భాగంగా సమర్థ సద్గురు నారాయణ గోశాల అధిపతి ప్రభు మహారాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతూ మడక గ్రామంలో రైతులు పశు సంరక్షణ కొరకు అదేవిధంగా వరిగడ్డిని కాలబెట్టకుండా నివారించడం కొరకు కాలుష్య నివారణలో భాగంగా రైతులకు ఆవులను ఇప్పించగలరని కోరడంతో గోశాల ప్రతినిధి ప్రభు మహారాజు పశు సంరక్షణ కింద పశువులను పెంచుకోవడం కోసం గ్రామంలోని 16 మంది రైతులకు పత్రాలు అందజేసుకుంటూ రెండు జతల ఎద్దులు, 14 ఆవులను గోశాల సంరక్షన్నార్థం అందజేసినారు ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి ఆవుల ముత్తయ్య, మాజీ వార్డు సభ్యులు గోశిక రాజేశం గోశాల యజమాన్యం వారికి రైతుల తరపున హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు గోశాల నుండి లబ్ధి పొందిన రైతులు కొంద్ర మధునయ్య గోశిక స్వామి గోశిక చంద్రయ్య గోశిక శ్రీనివాస్ గోశిక పద్మయ్య గోశిక కుమార్ మ్యాకల నరసయ్య మ్యాకల పోచయ్య చౌదరి రమేష్ ఎడ్ల రవీందర్ రెడ్డి రాయనవేని కుమార్ తూడి శ్రీనివాస్ నూనె రాజు నల్లగొని నరేందర్ నారం శ్రీనివాస్ గోశిక కరుణాకర్ రైతులకు ఆవులను ఇప్పించుటకు కృషి చేసిన మాజీ ఎంపిటిసి ఆవుల ముత్తయ్యకు మరియు గోశిక రాజేశం కు గోశాల అధిపతి ప్రభు మహారాజ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.